## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 82 | శనివారం, అక్టోబర్ 19, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2

# క్రమశిక్షణతో మెలగాల్సిందే..



క్యాడర్ కష్టం వల్లే ఈ విజయం.. వారికి అండగా నిలవాల్సిందే: బాబు

వైసీపీ తరహా దందాలు చేయొద్దు.. ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

ఎప్పటికప్పుడు దిద్దుబాటుకు పంచ సభ్య కమిటీ ఏర్పాటు

పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ

కూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలుండవు

కానీ... తప్పుచేసినవారిని వదిలిపెట్టం: సీఎం చంద్రబాబు

2లో

అమరావతి: 'కట్టుతప్పద్దు. క్రమశిక్షణ మరవొద్దు' అని టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలకు ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇసుక, మద్యం, ఇతర దందాల్లో జోక్యం చేసుకోవద్దని సూటిగా చెప్పారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జోనల్, ప్రాంతీయ ఇన్‌చార్జులతో



## మియాపూర్‌లో చిరుత..

భయాందోళనలో స్థానికులు

2లో

## రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

హైదరాబాద్ నగరంలో పెద్దఎత్తున ఆందోళన

ర్యాలీలను అడ్డుకొని లాఠీలు ఝుళిపించిన పోలీసులు



# స్కిల్స్ వర్సిటీకి వంద కోట్లు


అదానీ ఫౌండేషన్ భారీ విరాళం

సీఎం రేవంత్‌కు చెక్కు ఇచ్చిన గౌతమ్ అదానీ

వర్సిటీకి తమ సహకారం ఉంటుందని హామీ

వర్సిటీ ప్రకటించాక భారీ కార్పొరేట్ విరాళం ఇదే

500 కోట్ల కార్పస్ లక్ష్యంగా పెట్టుకున్న సర్కారు



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి భారీ విరాళం అందింది. దానికి అదానీ ఫౌండేషన్ రూ.100 కోట్ల విరాళాన్ని అందించింది.

## చాలెంజ్ చేస్తున్నా.. వస్తా పద

సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌ను స్వీకరించిన హరీశ్‌రావు

నేటి ఉదయం 9 గంటలకు స్వయంగా మీ ఇంటికి వస్తా

మూసీ, ప్రాజెక్టుల నిర్వాసితుల వద్దకు వెళ్లేందుకు సిద్ధం

ఫోర్త్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం



హైదరాబాద్: 'రేవంత్.. నేను చాలెంజ్ చేస్తున్నా. సెక్యూరిటీ లేకుండా వస్తా అన్నావు కదా.

## బాల్యవివాహం సామాజిక దురాచారం

వ్యక్తిగత చట్టాలు..


బాల్యవివాహ నిరోధక చట్టాన్ని అడ్డుకోజాలవు

సుప్రీం స్పష్టీకరణ.. మార్గదర్శకాల జారీ

చట్టం అమలుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారులు, పోలీసు విభాగం

మూడు నెలలకోమారు సర్వే

2లో





2లో

## వయనాడ్‌లో బీజేపీ అభ్యర్థి ఖుష్బూ!

## ఐటీ ఎగుమతులు, ఆర్థికవృద్ధిలో జీసీసీ కీలకం

టీహబ్‌లో జరిగిన జీసీసీ ఇన్నోవేషన్ సమ్మిట్-2024లో మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్/రాయదుర్గం: రాష్ట్ర ఐటీ ఎగుమతులు, ఆర్థికవృద్ధిని నడపడానికి మిడ్ మార్కెట్ గ్లోబల్ కేపబులిటీ సెంటర్(జీసీసీ) కీలకమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని టీహబ్‌లో జీసీసీ ఇన్నోవేషన్ సమ్మిట్%-%2024ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఏఐ, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్‌లో హైదరాబాద్‌కు ఉన్న అసాధారణ ప్రతిభతోపాటు, సహాయక విధానాలు, బలమైన మౌలిక సదుపాయాలతో మేము ఈ కీలక ప్లేయర్స్‌ను ఆకర్షించడానికి ప్రాధాన్యతనిచ్చామన్నారు. టీహబ్ తాత్కాలిక సీఈఓ సుజిత్ జాగిర్దార్ మాట్లాడుతూ జీసీసీలకు తెలంగాణ కీలక కేంద్రంగా మారుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్, తెలంగాణ రాష్ట్ర చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ శ్రీకాంత్‌లంక, ఏఎన్‌ఎస్‌ఆర్ సహ వ్యవస్థాపకుడు విక్రమ్ ఆహూజా



ప్రసంగించారు. టీహబ్ ఐఈఈఈ -టోరంటో, బిజినెస్ డెవలప్‌మెంట్ సెంటర్- కెనడా, మెడ్‌ట్రానిక్‌తో సహా కీలకమైన ఎనిమిది వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలను చేసుకున్నట్టు ప్రకటించింది.

## యాదగిరిగుట్ట లడ్డూపై కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్:యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామికి ప్రభుత్వం 60 కిలోల బంగారు తాపడం పెట్టనుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. అక్టోబర్ 18(శుక్రవారం) ఆమె మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రవ్యాప్తంగా అన్ని గుడుల లడ్డూలను టెస్టింగ్‌కు పంపితే యాదగిరి గుట్ట లడ్డూ భేష్ అని రిపోర్ట్ వచ్చింది. వేములవాడ దేవస్థానం మాస్టర్‌ప్లాన్ త్వరలోనే విడుదల చేస్తాం. త్వరలోనే దేవాలయాల్లో 24 రకాల ఆన్‌లైన్ సేవలను అందించడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. వేములవాడ రాజన్నకు 65 కిలోల బంగారంతో తాపడం చేయిస్తాం. బాసర సరస్వతి టెంపుల్ పునర్నిర్మాణం కోసం మాస్టర్‌ప్లాన్ రెడీ అయింది. వేములవాడను రూ.110 కోట్లతో అభివృద్ధి చేస్తాం'అని మంత్రి సురేఖ తెలిపారు.






# అడవి కాచిన వెన్నెల

## అడవి, వర్షంలో ఒక అమ్మాయి

## 50 కిలోమీటర్ల కాలినడకన ప్రయాణం

ఖానాపూర్ నియోజకవర్గం) జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18 ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఒక మారుమూల గ్రామంలో జరిగినటువంటి నిజం. ఇది కథ కాదు మన కళ్ళ ముందు జరుగుతున్న నిజం మాది ఒక చిన్న ఒక పల్లెటూరు. అందులో ఒక అమాయక కుటుంబం తల్లిదండ్రులు ఒక అబ్బాయి, అమ్మాయి. తండ్రి చాలా అమాయకుడు ఆ ఊరిలో చిన్న గుడిలో అర్చకత్వం చేసుకుంటూ పొట్టపోసుకుంటాడు. అమ్మాయి నిజంగా వెన్నెలంతా అందంగా ఉంది. చదువుల్లో చాలా చురుకుగా ఉండేది. ఇంటర్మీడియట్ పూర్తి అయి అవకముందే పేదరికం ఎలాంటి కట్న కానుకలు లేకుండా పెళ్లి చేసుకుంటాం అని వచ్చిన ఒక అబ్బాయి చాలా మంచోడు చదువుకున్నా డు అత్యున్నత ఉద్యోగం సాధించిన వారు అని ఆలోచన చేసి అమ్మాయి పెళ్లి చేశారు. అంతా బాగానే ఉంది, ఇక్కడే కథ కొత్త మలుపు తీసుకుంది. అమ్మాయి భర్తలో మగామృగం నిద్ర లేచాడు. బయట దురలవాట్లకు అలవాటు పడి, రెండు మూడు సంవత్సరాలకే వేరే వేరే వ్యసనాల వ్యామోహంలో పడి వెన్నెలని శారీరకంగా మానసికంగా హింసించడం మొదలు పెట్టాడు. అందరూ ఆడవాళ్ళలాగే వెన్నెల చాలా రోజుల వరకు ఎవరికి చెప్పుకోలేదు. ప్రస్తుతం ఆ హింస వయస్సు15 18 సంవత్సరాలు దాటింది. ఎన్ని రకాలుగా వేధించిన పేద తల్లిదండ్రులకు చెప్పుకోలేక తనలో తానే కృంగి కృశించి పోయేది. ప్రస్తుతం ఆ హింస పరాకాష్టకు చేరుకుంది. పర(లిలి)ను ఇంటికే తీసుకురావడం మొదలు పెట్టాడు, అది చూసి తట్టుకోలేని వెన్నెల మానసిక ఒత్తిడికి లోనయ్యింది, అదే అవకాశంగా భావించిన అతను వెన్నెల కి షాక్ ట్రీట్మెంట్ ఇప్పించి, డాక్టర్లతో కుమ్మక్కు అయ్యి మతిస్థిమితం లేదని సర్టిఫికేట్లు పుట్టించే ప్రయత్నం చేశాడు. తన సొంత పిల్లలతో ఒక్క మాట కూడా మాట్లాడించకుండా హీనాతి హీనంగా చూస్తున్నాడు. అనేకసార్లు వేరే వ్యసనాలను ఇంటికి తీసుకువస్తుంటే వెన్నెల ఇంటి నుంచి బయటకు వచ్చేసేది, ఒక్కసారి అయితే వర్షంలో రాత్రిపూట ఒక్కతే నడుచుకుంటూ అడవి గుండా అందులో పులుల సంరక్షణ ప్రాంతంలో 50కిలో మీటర్ల కి పైగా నడుస్తూనే వెళ్ళింది. ఇలా అనేకసార్లు జరిగింది. నువ్వు ఎలాగైనా అయినా ఉండు కానీ ఇంటికి తీసుకురాకు అని చాలా బ్రతిమిలాడేది. కానీ ఆ కర్కశ భర్త అస్సలు అర్థం చేసుకోడు. విడాకులు ఇస్తే భరణం చెల్లించాలి, అడ్డు లేకుండా చేస్తే జైలుకి వెళ్ళాలి. సో చాలా తెలివిగా పక్కా ప్లానింగ్ తో ఇలా చేస్తున్నాడు. కుక్కని చంపాలంటే పిచ్చిదానీగా ముద్ర వేయాలి. ఇప్పుడు వెన్నెల జీవితంలో అదే జరుగుతోంది. వదిలేసి వద్దాము అంటే పిల్లలు ఉన్నారు, పిల్లలను తోడుగా తీసుకుని వస్తే ఇంటి దగ్గర అత్యంత పేదరికం. తననే చేసుకోలేని కుటుంబం తన పిల్లలనెలా చూసుకుంటారు. ఒంటరిగా బ్రతకలేదు, కుటుంబానికి భారం అవలేదు, ఎదిరించి బ్రతకలేదు. గట్టిగా అడగడానికి ఉన్న ఒక్క అన్నా. అన్న మనవాడు అయిన వదిన మనది కాదు వారి సంసారం వారిది. వారే ఆర్థిక మానసిక సమస్యలతో బాధపడుతున్నారు.

వారికి మరో బరువుల సమస్యల ఉండకూడదని నిర్ణయించుకొని ఈ అడవి కాచిన వెన్నెల జీవితం ఏం అవుతుందో. కటిక అమావాస్య చీకటి నిండుకున్న వెన్నెల జీవితంలో వెలుగు వస్తుందా. ఇది కథ కాదు మన కళ్ళ ముందు జరుగుతున్న నిజం. కళ్ళుండి మనం చూడలేకపోతున్న యథార్థ గాథ. ఇది అమ్మాయి వరకు తెలిసిన కథ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాలని, జీఓ నంబర్ 29 రద్దు చే యాలని డిమాండ్ చేస్తూ గ్రూప్%-%1 అభ్యర్థులు శుక్రవారం మరోసారి నిరసనలకు దిగారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో ర్యాలీలు నిర్వహిస్తూ రావడంతో నగరంలోని అశోక్‌నగర్, గాంధీనగర్, ఆంధ్రా కేఫ్, జవహర్‌నగర్‌లలో రోడ్లు కిక్కిరిసిపోయాయి. భారీగా మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. అయితే అభ్యర్థులను అదుపు చేయడం వారికి కష్టతరంగా మారింది. చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్లు సీతయ్య, రాంబాబు, ఎస్‌ఐలు, సిబ్బంది లాఠీలకు పనిచెప్పారు.దీంతో విద్యార్థులు వీధుల్లోకి పరుగెత్తారు. పోలీసులు వారిని తరుముతూ వెళ్లి చెదరగొట్టారు. ఈ క్రమంలో కొందరికి గాయాలయ్యాయి. కొందరు అభ్యర్థులు సమీపంలోని దుకాణాలు, బేకరీల్లోకి, చాయ్ దుకాణాల్లోకి వెళ్లగా, పోలీసులు వాటిల్లోకి సైతం వెళ్లి బయటకు లాక్కొచ్చి పోలీస్‌స్టేషన్లకు తరలించారు. పరుగెత్తకుండా మొండికేసి బైఠాయించిన వారిని కూడా పోలీసులు అరెస్టు చేసి బేగంపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. లాఠీచార్జిపై గాంధీనగర్‌లోని ఎస్‌బీఐ బ్యాంకు, ఆంధ్రాకేఫ్ సమీపంలో, ఆర్టీసీక్రాస్‌రోడ్డు, ఇందిరాపార్కు రోడ్డులో నిరుద్యోగ అభ్యర్థులు నిరసనకు దిగగా.. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ ఇతర నేతలు మద్దతు పలికారు. అయితే పోలీసులు వారిని కూడా అదుపులోకి తీసుకున్నారు. గ్రూప్%-%1 పరీక్షల రీ షెడ్యూల్‌కు పట్టుపడుతున్న అభ్యర్థులకు కేంద్రమంత్రి బండిసంజయ్ మద్దతు ప్రకటించారు. శుక్రవారం పలువురు గ్రూప్%-%1 అ భ్యర్థులు కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో బండిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

# మియాపూర్‌లో చిరుత..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: అడవుల్లో ఉండే చిరుత భాగ్యనగరంలోకి ఎంటరైంది. శుక్రవారం(అక్టోబర్ 18)మియాపూర్ లో చిరుత సంచరించడం సంచలనం రేపింది. చిరుత సంచారంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ఏకంగా మియాపూర్ మెట్రో స్టేషన్ వెనుక భాగంలో చిరతు సంచరించింది. స్థానికుల సమాచారంతో చిరుత సంచరించిన విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో చిరుత కోసం పోలీసులు గాలిస్తున్నారు. చిరుత సంచరిస్తున్న వీడియోను స్థానికులు ఫోన్‌లో బంధించారు.

# క్రమశిక్షణతో మెలగాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గతంలో వైసీపీ పాలకులు పాల్పడిన దందాల జోలికి వెళ్లవద్దని హెచ్చరించారు. "ఇసుక విషయంలో ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు వేలు పెట్టవద్దు. తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించవద్దని అధికారులకు స్పష్టంగా చెప్పాను. ఇసుక విధానం సక్రమంగా అమలు కాకపోతే అధికారులను కూడా బాధ్యులను చేస్తాను. మద్యం విషయంలో కూడా ఎవరూ జోక్యం చేసుకోవద్దు" అని సూటిగా చెప్పారు. వారసత్వంగా వస్తున్న మద్యం వ్యాపారం చేసుకుంటే ఏమీ కాదని.. కానీ ఇతరులు జోక్యం చేసుకుంటే పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటుందని స్పష్టం చేశారు. దారి తప్పుతున్న పార్టీ ఎమ్మెల్యేలను ఎప్పటికప్పుడు గుర్తించి, వారిని హెచ్చరించేందుకు పార్టీపరంగా పంచ సభ్య కమిటీ వేస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం... "వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ప్రజలు నిరసించారు. ఘోర పరాజయం పాలైనవాళ్లు మనకు ఆదర్శం కాదు. వాళ్ళ మాదిరిగా ఉండాలని మనం అనుకోవద్దు. పంచ సభ్య కమిటీ నుంచి మీకు పిలుపు వచ్చిందంటే మీరు గీత దాటినట్లు లెక్క. మీరు ఏం తప్పులు చేశారో... చేస్తున్నారో ఆ కమిటీ మీకు చెబుతుంది. దిద్దుకోవాలని సూచిస్తుంది. అప్పటికీ మార్పు రాకపోతే తర్వాత నేను పిలవాల్సి వస్తుంది. అప్పటికీ మార్పు రాకపోతే ఆ తర్వాత చర్యలు తీవ్రంగా ఉంటాయి. ఉన్నది ఉన్నట్లు మాట్లాడటానికే నేను ఇక్కడకు వచ్చాను" అని చంద్రబాబు తేల్చి చెప్పారు. "నా నుంచి మీరు చాలా ఆశిస్తున్నారు. మీ పనితీరు బాగుండి మీకు మంచి పేరు వస్తే మీ గురించి నేను ఆలోచిస్తాను. కొత్తగా ఎమ్మెల్యేలు అయిన వారికి... సీనియర్లకు అందరికీ ఇదే వర్తిస్తుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. చాలా మంది పనితీరులో ఇంకా మార్పు రావాల్సి ఉందని తెలిపారు.

**అరాచకం నుంచి అభివృద్ధి దిశగా...**

రాష్ట్రంలో ఐదేళ్లు అరాచకం జరిగిందని, అందరూ బాధలు పడ్డారని చంద్రబాబు పేర్కొన్నారు. "నన్ను కూడా జైలులో పెట్టారు. ఆ సమయంలో పవన్ కల్యాణ్ నన్ను కలిసిన అనంతరం కలిసి పోటీ చేస్తామని ప్రకటించారు. బీజేపీ కూడా కలిసి పోటీ చేయడానికి ముందుకొచ్చింది. ఎన్నికల్లో పొలిటికల్- సోషల్ రీఇంజనీరింగ్ చేశాం. టీడీపీకి అండగా ఉన్న బీసీలకు ప్రాధాన్యమిచ్చాం. ఒక్కసారి కూడా అసెంబ్లీకి రాని వర్గాలకు ప్రాధాన్యమిచ్చి సీట్లు ఇచ్చాం. పార్టీని నమ్ముకున్న వారికి కూడా పొత్తు వల్ల సీట్లు ఇవ్వలేకపోయాం. టీడీపీకి కొన్ని కుటుంబాలు అంకితమయ్యా యి. ప్రాణాలకు పణంగా పెట్టి పార్టీ కోసం పనిచేశారు. గత ఐదేళ్లలో కార్యకర్తలు అన్ని విధాలా నష్టపోయారు. రాజకీయాల్లో ఎప్పుడూ చూడని విధంగా గత పాలకులు కక్ష సాధింపులకు పాల్పడ్డారు. పార్టీ కార్యకర్తల ఆస్తులు, ఆదాయ వనరులు నాశనం చేశారు. మన ప్రభుత్వంలో పనులు చేసిన వారికి బిల్లులు ఇవ్వకుండా విజిలెన్స్ విచారణ పేరిట నిలిపేశారు. ఇలాంటి ఇబ్బందులు ఎప్పుడూ చూడలేదు. అయితే వైసీపీ ప్రభుత్వ దౌర్జన్యాలు, బెదిరింపులకు తట్టుకుని నిలదొక్కుకున్నాం. ఎదిరించాం.. కార్యకర్తలకు అండగా ఉన్నాం. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.259 కోట్లు నీరు-చెట్టు, రూ.500 కోట్లు ఉపాధిలో పెండింగ్ బిల్లులు చెల్లించాం. కార్యకర్తలకు న్యాయం చేస్తేనే వారు మనకు అండగా ఉంటారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా దానికి పరిష్కార మార్గం చూపాల్సిన బాధ్యత మనపై ఉంది" అని తెలిపారు. గత పాలకులు కేంద్రం ఇచ్చిన నిధులు దారి మళ్లించారని, ఇప్పుడు నిధులు అడుగుతుంటే గతంలో ఇచ్చిన నిధులకు యూసీలు అడుగుతున్నారని తెలిపారు. పంచాయతీలకు ఇవ్వాల్సిన రూ.990 కోట్లు మళ్లించారని.. దీంతో రూ. 1,200 కోట్లు కేంద్రం నుంచి రాకుండా పోయాయని చెప్పారు. మనం వచ్చాక 990 కోట్లు చెల్లించడంతో ఇప్పుడు రూ.1,200 కోట్లు పంచాయతీలకు రాబోతున్నాయన్నారు. ఇంకా ఏమన్నారంటే.. విజయవాడలో వరదల సమయంలో రాత్రింబవళ్లూ పనిచేశామని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో ఈ వరద వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో స్వచ్ఛందంగా రూ.450 కోట్లపైన విరాళాలను ప్రజలు అందించారన్నారు. "ఎప్పుడూ వరదలు వచ్చినా బాధితులకు వెయ్యి లేదా రూ.2 వేలు ఇచ్చేవారు.

# స్కిల్స్ వర్సిటీకి వంద కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రముఖ పారిశ్రామికవేత్త, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ మేరకు చెక్ అందించారు. ప్రభుత్వం నెలకొల్పనున్న స్కిల్స్ యూనివర్సిటీకి తమ గ్రూప్ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. స్కిల్స్ వర్సిటీని ప్రకటించిన తర్వాత కార్పొరేట్ కంపెనీల నుంచి అందిన అతి పెద్ద విరాళం ఇదే. రాష్ట్రంలో యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు పెంచాలన్న లక్ష్యంతో స్కిల్స్ వర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. %రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో 150 ఎకరాల్లో ఏర్పాటు కానున్న వర్సిటీకి ఆగస్టు ఒకటో తేదీన శంకుస్థాపన చేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రాను దీనికి చైర్మన్‌గా నియమించారు. వర్సిటీ నిర్వహణ పూర్తి బాధ్యతలను మీపైనే పెడుతున్నామని గత నెల 19న నిర్వహించిన వర్సిటీ తొలి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి.. ఆనంద్ మహీంద్రాను ఉద్దేశించి స్పష్టం చేశారు. రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. వర్సిటీకి భవిష్యత్తులోనూ నిధుల సమస్య రాకూడదన్న లక్ష్యంతో రూ.500 కోట్లతో ప్రత్యేకంగా కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని సీఎం ఇప్పటికే నిర్ణయించారు. ఇందుకు ఆర్థిక సహకారం అందించాలని కార్పొరేట్ కంపెనీలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.100 కోట్లను తొలి బోర్డ్ మీటింగులోనే సీఎం రేవంత్ ప్రకటించారు. ఆ సమావేశంలోనే పలువురు పారిశ్రామికవేత్తలు కూడా తమ వంతు విరాళాలు ప్రకటించారు కూడా. తాజాగా అదానీ ఫౌండేషన్ రూ.100 కోట్లను అందించింది. ఈ నేపథ్యంలోనే వర్సిటీలో భాగస్వామ్యం అవుతున్న కార్పొరేట్ కంపెనీలు సైతం భారీ విరాళాలను ప్రకటించే అవకాశాలున్నాయి. వర్సిటీ తొలి బ్యాచ్ నవంబరు నాలుగో తేదీ నుంచి ప్రారంభం కానుంది.

# చాలెంజ్ చేస్తున్నా.. వస్తా పద

పోదాం పదా..డేట్, టైమ్ మీరే చెప్పండి. నేను కారు డ్రైవ్ చేస్తా. మీరు నేను పోదాం. లేదంటే నేను రేపు 9 గంటలకు మీ ఇంటికి వస్తా. ముందు మూసీ బాధితులను కలిసిన తర్వాత మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయకసాగర్ కట్ట మీదకు వెళ్లి నిర్వాసితులతో మాట్లాడుదాం. సిగ్గు లేకుండా మాట్లాడుతున్నావు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఇచ్చాం 'అంటూ సీఎం రేవంత్‌రెడ్డి గురువారం చేసిన సవాల్‌పై మాజీమంత్రి టి.హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు.'మూసీ ఫ్రంట్ పేరిట రూ.లక్షన్నర కోట్లతో సుందరీకరణ, పునరుజ్జీవం చేస్తామని ప్రజల మధ్య ప్రకటించిన సీఎం రేవంత్ అలా ఎవరు అన్నారంటూ మాట మారుస్తున్నాడు. మెగాస్టార్లు సూపర్‌స్టార్లను మించి నటిస్తున్నాడు. శత్రుదేశాల మీద దాడి చేసినట్టుగా పేదల ఇళ్లపై జరుగుతున్న కూల్చివేతలను ప్రశ్నిస్తే మల్లన్నసాగర్ నిర్వాసితుల గురించి మాట్లాడుతున్నాడు'అని చెప్పారు. తెలంగాణభవన్‌లో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, నాయకులు పి.కార్తీక్‌రెడ్డి, దేవీప్రసాద్‌తో కలిసి హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. 'ఎన్నికల హామీలను విస్మరించి సీఎం పదవి స్థాయిని దిగ జార్చేలా రేవంత్ మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌తోపాటు అనేక నగరాల మీదుగా అనేక నదులు ప్రవహిస్తున్నాయనే జ్ఞానం లేదు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు 4వేల ఇళ్లు ఇవ్వడంతోపాటు 2013 భూసేకరణ చట్టంలో పేర్కొన్న పరిహారం కంటే ఎక్కువే ఇచ్చాం. (పునరావాసకాలనీ ఫొటో చూపిస్తూ).. మూసీ తలంలో ఉన్న ఇళ్లు కూల్చి బాధితులకు పరిహారం ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తోంది. డీపీఆర్, పర్యావరణ అనుమతులు లేకుండానే ప్రాజెక్టు పేరిట ఇల్లు కూల్చే అధికారం లేదు. నదితలంలో ఉన్న నిర్వాసితులకు కూడా 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపచే యాలి.మూసీ రివర్‌ఫ్రంట్ పేరిట ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో తయారు చేసిన వీడియోలు చూపుతూ రేవంత్ స్టంట్లు చేస్తున్నాడు. బీఆర్‌ఎస్ పాలనలో 31 ఎస్‌టీపీలతో మూసీ పునరుజ్జీవంకు ప్రయత్నాలు చేశాం. కొండపోచమ్మ సాగర్ నుంచి గోదావరి జలాలను మూసీకి తరలించేలా వ్యాప్కోస్ సంస్థ డీపీఆర్ కూడా ఇచ్చింది. కానీ మల్లన్నసాగర్‌కు ప్లాన్ మార్చి కాంట్రాక్టర్లకు రూ.4వేలు లాభం చేసేలా రేవంత్ కుట్ర పన్నాడు. ఫార్మాసిటీ కోసం సేకరించిన 13 వేల ఎకరాల భూమిలో ఫోర్త్‌సిటీ పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని అనుకుంటున్నాడు. ఫార్మాసిటీతో కాలుష్యాన్ని తగ్గించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడంతోపాటు మూసీ పునరుజ్జీవం కూడా సాధ్యమవుతుంది. సబర్మతి నది తరహాలో గైడ్‌వాల్ నిర్మించి వరదలు నివారించొచ్చు.

# బాల్యవివాహం సామాజిక దురాచారం

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: బాల్య వివాహం ఓ సామాజిక దురాచారమని, పర్సనల్ చట్టాలు, వాటిలోని సంప్రదాయాలు బాల్య వివాహ నిరోధక చట్టాన్ని అడ్డుకోజాలవని సుప్రీంకోర్టు పేర్కొంది. మైనర్‌గా ఉన్నప్పుడే వివాహం చేయటం వల్ల తనకు నచ్చిన జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం సదరు వ్యక్తులు కోల్పోతారని గుర్తు చేసింది. బాల్య వివాహ నిరోధక చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ 'సేవ' అనే స్వచ్ఛందసంస్థ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపి 141 పేజీల తీర్పును వెలువరించింది.బాల్య వివాహాల నిరోధానికి తొమ్మిది శీర్షికల కింద పలు మార్గదర్శకాలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు, సంబంధిత ప్రభుత్వ సంస్థలకు ఈ తీర్పులో సుప్రీంకోర్టు జారీ చేసింది. బాల్య వివాహ నిరోధక చట్టం అమలుకు జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కొందరు అధికారులను నియమించాలని, వారికి ఇతర బాధ్యతలేవీ అప్పగించకూడదని ఈ మార్గదర్శకాల్లో సుప్రీంకోర్టు తెలిపింది. చట్టం అమలు తీరుపై మూడునెలలకోమారు సర్వే నిర్వహించాలని నిర్దేశించింది.జిల్లా స్థాయిలో బాల్యవివాహాలను నిరోధించే బాధ్యత ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు తీసుకోవాలని పేర్కొంది. అంతేగాక, ఒక ప్రత్యేక పోలీసు విభాగాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించింది. బాల్యవివాహ ఘటనలపై న్యాయమూర్తులు కూడా సుమోటోగా తీసుకొని ఆదేశాలు జారీ చేయాలని తెలిపింది.

# బందీలను వదిలేస్తే రేపే యుద్ధ విరమణ

రేపే యుద్ధం ముగుస్తుందని ఆయన శుక్రవారం పేర్కొన్నారు. 'యాహ్యా సిన్వర్ మరణించాడు. రఫాలో ధైర్యవంతులైన ఇజ్రాయెల్ సైనికులు ఆయనను చంపేశారు. అయితే, ఇది గాజాలో యుద్ధానికి ముగింపు మాత్రం కాదు. యుద్ధం ముగిసే ప్రక్రియకు ఆరంభం మాత్రమే. హమాస్ ఆయుధాలను, బందీలను విడిచిపెడితే రేపే యుద్ధం ముగుస్తుంది. గాజా ప్రజలకు ఇది నా స్పష్టమైన సందేశం' అని నెతన్యాహూ పేర్కొన్నారు. ప్రస్తుతం హమాస్ వద్ద ఇజ్రాయెల్ సహా 23 దేశాలకు చెందిన 101 మంది పౌరులు బందీలుగా ఉన్నారని నెతన్యాహూ తెలిపారు. బందీలను తిరిగి తీసుకురావడానికి ఇజ్రాయెల్ కట్టుబడి ఉందని, బందీలను అప్పగించిన వారి రక్షణకు తమది భరోసా అని పేర్కొన్నారు. యాహ్యా సిన్వర్ మరణించిన విషయాన్ని హమాస్ శుక్రవారం ధ్రువీకరించింది. సిన్వర్ వీరోచిత అమరుడని, ఆయుధాన్ని వదలకుండా సైన్యాన్ని ముందుండి నడిపించారని హమాస్ ప్రతినిధి ఖలిల్ అల్ హయ్య ప్రకటించారు.

# వయనాడ్‌లో బీజేపీ అభ్యర్థి ఖుష్బూ!

న్యూఢిల్లీ: వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికలో తమ పార్టీ తరఫున సినీనటి ఖుష్బూ సుందర్‌ను బరిలోకి దింపాలని బీజేపీ అధిష్ఠానం యోచిస్తోందని తెలుస్తోంది. పార్టీ తరఫున పోటీలో నిలిపే అభ్యర్థుల షార్ట్‌లిస్ట్‌లో ఖుష్బూ పేరును సైతం చేర్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంకగాంధీకి ఖుష్బూ అయితేనే గట్టిపోటీ ఇవ్వగలరనే భావన వ్యక్తమవుతోంది. దవయనాడ్‌లో వచ్చే నెల 13న పోలింగ్ జరగనుంది. పార్టీ సీనియర్లయిన ఎంటీ రమేశ్, శోభా సురేంద్రన్, ఏపీ అబ్దుల్లా కుట్టి, షాన్ జార్జ్ పేర్లను బీజేపీ తీవ్రంగా పరిశీలిస్తోంది. ఈ కసరత్తు కొలిక్కి వస్తున్న వేళ ఖుష్బూ పేరు తెరపైకి వచ్చింది. నిజానికి ఖుష్బూ 2010లో డీఎంకేలో చేరి, అనంతరం 2014లో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా పనిచేశారు. అనంతరం 2021లో కాంగ్రెస్‌ను వీడి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. ఆమె ప్రస్తుతం బీజేపీ తమిళనాడు యూనిట్‌లో భాగంగా ఉన్నారు. తమిళనాడు నేపథ్యం ఉన్న ఆమెను వయనాడ్‌లో పోటీకి నిలిపే విషయమై బీజేపీ అగ్ర నాయకత్వం రాష్ట్ర పార్టీ నేతల అభిప్రాయాలను సేకరిస్తోంది. రాష్ట్ర శాఖ తెలిపే అభిప్రాయం మేరకు అభ్యర్థిత్వంపై పార్టీ తుది నిర్ణయం తీసుకోనుంది. ఒకట్రెండు రోజుల్లోనే పార్టీ అభ్యర్థిని ప్రకటించనుంది.



## హెూట్టేబెట్టా కల్లూరోప్పం

## గ్రామాల్లో పల్లెపండుగ మడకశిర ఇన్చార్జి

జనసంద్రం న్యూస్ అక్టోబర్ 18 హెూట్టేబెట్టా కల్లూరోప్పం గ్రామాల్లో పల్లెపండుగలో పాల్గొన్న రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ వి.ఎం పాండురంగప్ప టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి మండల పార్టీ కన్వీనర్ దాసిరెడ్డి ,ఎంపీడీవో ప్రసాద్ ఏపీవో ఓబులప్ప టెక్నికల్ అసిస్టెంట్ స్వాతి పంచాయతీ కార్యదర్శి పరమేష్ ఆర్ టి ఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ క్లస్టర్ ఇంచార్జ్ భరత్ నాయకులు ప్రకాష్ మీసేవ వెంకటేష్ రవికుమార్ రాజకుమార్ నాగేంద్ర మారన్న రంగప్ప బొమ్మన్న తదితరులు పాల్గొన్నారు.



## నెహ్రు నగర్ లో %-%పల్లె పండుగ కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్ లో సీసీ రోడ్డుకు ఎంపీడీవో జి రెడ్డయ్య, పి ఆర్ ఏ ఈ సుబ్రహ్మణ్యం, జెఈ వెంకటపతి భూమి పూజ చేసి ప్రారంభించారు ఎంపీడీవో జి రెడ్డయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నెహ్రూ నగర్ నందు 120 మీటర్లు పొడవుతో 3 మీటర్లు వెడల్పుతో నాలుగు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు ఈ పని దాదాపు జనవరిలోపు పూర్తి అవుతుందని చెప్పారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పల్లె పండుగ అనే కార్యక్రమాన్ని 14 నుంచి 20 వరకు పంచాయతీ వారోత్సవాలలో భాగంగా4500 కోట్లతో 25 రకాల పనులను చేయాలని నిర్ణయించారని పల్లెల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ, కాలువలు నీటి ఎద్దడి ఉన్నచోట బోర్లు, కరెంటు మొదలగు పనులన్నీ రాష్ట్రంలో జరుగుతున్నాయని ఈ కార్యక్రమాల వలన పల్లెల రూపు రేఖలు మారిపోతాయని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు పి ఆర్ ఏ ఈ సుబ్రహ్మణ్యం, ఈ ఓ ఆర్ డి మేనేజర్స్, జై వెంకటపతి, ఎం రంగారెడ్డి కావాలి ఆంజనేయులు, జానకిడు చంద్రయ్య, సుంకర వెంకటరమణ, కట్టమీద ఆంజనేయులు, గంటా వెంకటకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, వట్టికాళ్ల రమణ, మార్లవాండ్లపల్లి ఓబులేసు, ఆంజనేయులు, జానకిడు అంజి, ఊరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మరో హరిత విప్లవం పై పోరాటానికి సిద్ధం కండి

**-ప్రజలకు పిలుపునిచ్చిన గ్రీన్ భారత్ ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి వారి శంకర్ నారాయణ**

**-జిల్లా కలెక్టర్ వారి సహకారం తోడైతే చెట్లు నాటే కార్యక్రమం ఉద్యమంల ముందుకు నడిపిస్తాం,**



మడకశిర ఇన్చార్జ్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18

ప్రముఖ పర్యావరణవేత్త ఉద్యమకారుడు గ్రీన్ భారత్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ రెడ్డివారి శంకర్ నారాయణ( 28 అవార్డుల గ్రహీత) మరో హరిత విప్లవం పైన పోరాటానికి సిద్ధం కండని ప్రజలకు పిలుపునిచ్చారు ,ఆంధ్ర ప్రదేశంలో మూడు రోజుల నుంచి విస్తారంగా వర్షాలు పడుతున్నాయి, ఆంధ్రప్రదేశ్ లో విస్తారంగా వర్షాలు పడుతున్న సందర్భంలో సత్య సాయి జిల్లా లో హరిత ఉద్యమం ప్రారంభమై హరితాంధ్రప్రదేశ్ నిర్మాణ ఏర్పాటుకు బాటలు వేయటానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలలు నిజం చేయుటకు జిల్లా అధికారులు చొరవ చూపాలి వెంటనే జిల్లా అంతట మొక్కలు నాటే కార్యక్రమం ఉద్యమం ల ముందుకు తీసుకెళ్ళుటకు మా గ్రీన్ భారత్ ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకు నడిపిస్తాం,వెంటనే యూనివర్సిటీ విద్యార్థుల స్థాయి నుండి ప్రాథమిక విద్యార్థుల స్థాయి వరకు పాల్గొనుటకు అధికారులతో చర్చించి వెంటనే ముమ్మరంగా చెట్లు నాటుటకు సంసిద్ధులు కావాలని గ్రీన్ భారత్ ఆధ్వర్యంలో గ్రామాలలో విలేజ్ గ్రీన్ బెల్టు కమిటీలు, మహిళా హరిత ఉద్యమాలు మరియు గ్రీన్ సైన్యాలను ఉపయోగించి స్కూల్ గార్డెన్స్ మరియు దేవాలయాలు మరియు కార్యాలయాల చుట్టూ ముమ్మరంగా మొక్కలు నాటుటకు సిద్ధం కండి రాయలసీమలో అనంత కరువు జిల్లాలో ఎడారి నివారణ కోసం 33 సంవత్సరాల నుంచి ఉపాధ్యాయుడుగా ఉంటూ రిటైర్డ్ అయిన తర్వాత అవిశ్రాంతముగా పోరాటం చేస్తూ హరితాంధ్ర ప్రదేశ్ నిర్మాణం కోసం మా గ్రీన్ భారత్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం, అనంతపురం ఉమ్మడి జిల్లాలోఅప్పటినుంచి ఇప్పటివరకు దాదాపు 15 లక్షల మొక్కల వరకు నాటి అవి ఇప్పుడు మహా వృక్షాలై సమస్త జీవరాసులకు ఆక్సిజన్ అందిస్తున్నాయి. భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి భారతీయుడు ఒక్కొక్కరు ఒక చెట్టు నాటగలిగితే దేశమంతా పచ్చనిమయం అవుతుంది భారతదేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా జీవిస్తారు. భారత్ ను గ్రీన్ భారత్ చేయడమే మా ముందున్న లక్ష్యం అని అన్నారు.




## మానస వైన్స్ నూతన ప్రారంభోత్సవం

## కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్ అక్టోబర్18,మాచర్ల పట్టణంలోని అన్నపూర్ణ లాడ్జి వద్ద కంభంపాటి అనిల్ కుమార్ చంటి మరియు రామిశెట్టి సైదారావు నూతనంగా ఏర్పాటు చేసిన మానస వైన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో మాచర్ల పట్టణ జనసేన నాయకులు పాల్గొన్నారు.

# 8వేల కోట్లు విద్యుత్ భారం రద్దు చేయకపోతే ప్రజా ఉద్యమం తప్పదు.

**ఏపీఈపిడిసియల్ వద్ద ధర్నాలో**

**సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గంగారావు హెచ్చరిక.**




జనసముద్రం న్యూస్, సీతమ్మధార,విశాఖపట్నం,అక్టోబర్18 టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం ప్రజలపై భారాలు వేయమని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన 120 రోజులకే విద్యుత్ ట్రూ అప్, ఇందన సర్దుబాటు చార్జీలు పేరుతో 8114 కోట్ల రూపాయలు భారం మోపడం తగదని వీటిని తక్షణమే రద్దు చేయకపోతే ప్రజా ఉద్యమం తప్పదని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి గంగారావు కూటమి ప్రభుత్వానికి హెచ్చరించారు. 18 న రాష్ట్ర వ్యాప్త ధర్నాలకు సిపిఎం పిలుపునందుకొని విశాఖపట్నం గురుద్వారా వద్ద గల ఏపీఈపిడిసియల్ ఎదుట సిపిఎం జిల్లా కమిటీ ధర్నా చేపట్టింది. ఈ కార్యక్రమంలో గంగారావు పాల్గొని మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు విద్యుత్ భారాలు వేస్తే టిడిపి, జనసేన, రాష్ట్ర బీజేపీ నాయకులు వైసీపీ బాదుడే బాదుడు అని గొంతె చించుకొని, మేము అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి కూడా ప్రజలపై భారాలు వేయం మాకు ఓటయ్యండి అని ప్రజలకు చెప్పి నేడు 8వేల కోట్లు ఎలా భారం వేస్తారని ప్రశ్నించారు. వచ్చే యాడాదికి కూడా మరో 11700 కోట్లు భారం వేయడానికి సిద్ధం చేసారని విమర్శించారు. మాది మంచి పప్రభుత్వం అని 100 రోజుల సంబరాలు చేసుకొని రాష్ట్రంలో నిత్యావసర ధరలు, సిమ్మెంట్, ఇసుక, ఐరెన్, ఆయిల్ వంటి ధరలు పెంచడమేనా మంచి ప్రభుత్వమని నిలదీశారు. మోడీ తెచ్చిన విద్యుత్ సంస్కరణలు 2020 చట్టంకి నాడు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు మద్దతుగా నిలిచారా లేదా అని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమా కార్పొరేట్ల ప్రభుత్వమా అని అడిగారు. ఎప్పుడో 2021-22 సంవత్సరాలలో వాడిన విద్యుత్ కు ఇప్పుడు భారాలు మోపడమేమిటని అన్నారు. ఈ భారాలు ప్రజల ఇంటి అవసరాలకే కాదు వాణిజ్యం, వ్యాపారం, పరిశ్రమలు, గృహ వినియోగం, చిన్న పరిశ్రమలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. ఇది కేవలం విద్యుత్ ప్రవేట్ వ్యక్తుల లాభాలు కోసం ప్రజలపై భారాలు వెయ్యడమేనని, వీటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్. కే. ఎస్ వి కుమార్ మాట్లాడుతూ టిడిపి, జనసేన కూటమి ఇప్పటికే అనేక భారాలు మోపింది. ఇంకా భారాలు పాడబోతున్నాయి. ఈ భారాలుకు వ్యతిరేకంగా నవంబర్ 8 నుండి 15 వరకు ప్రజాపోరు కార్యక్రమం ద్వారా ఇంటిఇంటికి సిపిఎం వెళ్లి ప్రజలను చైతన్యపరిచి సచివాలయాల వద్ద ధర్నాలు చెప్పడతామన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు పి మణి, యు ఎస్ యన్ రాజు, జి అప్పలరాజు, పి వెంకటరావు, చంద్రశేఖర్, ఎం సూరీడు, త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ సర్దుబాటు చార్జీలను వెంటనే రద్దు చేయాలి




జనసముద్రం న్యూస్,కంచరపాలెం, మాధవధర,విశాఖపట్నం,అక్టోబర్18సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఇంధనపు సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని పిలుపునిచ్చింది. దానిలో భాగంగా కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో మాధవధార అంబేద్కర్ కాలనీలో కరెంట్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది అనంతరం అంబేద్కర్ కాలనీ లో ప్రదర్శన జరిగింది. పెంచిన ట్రూఅప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలు, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులు తర్వాత ఇంధన సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ చార్జీలు పేరుతో 2,114 కోట్లు ప్రజలపై భారాలు వేసి బాదుడే బాదుడు మోపుతుంది . గత ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఇందనపు సర్దుబాటు చార్జీలు వేసినప్పుడు తెలుగుదేశం పార్టీ మేము అధికారంలోకి వస్తే వెంటనే దాన్ని రద్దు చేస్తామని తెలియజేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై భారాలు వేయటమే పనిగా పెట్టుకుంది తెలుగుదేశం ప్రభుత్వం. 2022 -2023 సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు అదనపు కరెంటు వాడుకున్నారని నెపంతో ఇందనపు సర్దుబాటు చార్జీలు, ట్రూఅప్ చార్జీలు, స్మార్ట్ మీటర్లు పెట్టాలని కూటమి ప్రభుత్వం యొక్క విధానం. వీటిని వెంటనే రద్దు చేయాలి అని లేకపోతే మరో విద్యుత్ పోరాటానికి ప్రజల సిద్ధమవుతారని వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యులు శ్రావణ్ అధ్యక్షత వహించారు. జోన్ కార్యదర్శి బొట్టా. ఈశ్వరమ్మ,జోన్ నాయకులు %+చీ% మూర్తి మాట్లాడారు. జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి. పద్మ,జోన్ నాయకులు ఎం.ఈశ్వరరావు, బి. సింహాచలం, ఓ.విజయ, తెలుగు రమణ, ఎస్. రామ్ గోపాల్, కె.సత్యనారాయణ, ఆర్.భవాని, కె.పార్వతి, కె.జనార్ధనమ్మ, నరసింగరావు పాపారావు, గోపాలకృష్ణ ,బి.టి.స్వామి పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి పల్లెలే పట్టుకొమ్మలు

**ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజి కాలవలు ఏర్పాటు...ఎంపీడీవో,ఏపీవో**




రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్, అక్టోబర్ 18 రామాపురం మండలం గోపగుడి పల్లెలో సిసి రోడ్డుకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేసిన ఎంపీడీవో జాషువా ఏపీవో పెంచలయ్య, ఈ సందర్భంగా ఎంపిడివో జాషువా మాట్లాడుతూ...పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు కూటమి ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నారు పల్లెపండుగ, పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించుకోనుందన్నారు. గోపగుడిపల్లిలో కూడా మూడు లక్షల వేలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వం పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా, ఏపీవో పెంచలయ్య, ఏ ఈ జగదీష్ వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు. నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## గుడివాడ నియోజకవర్గ అభ్యున్నతే లక్ష్యంగా

## ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కష్టపడుతున్నారు: కూటమి పార్టీల నేతలు



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.18. రూరల్ మండలంలో నిర్వహించిన పల్లె పండుగలో పాల్గొన్న జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్.... మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి రూ.46 లక్షలతో సి.సి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నాయకులు గుడివాడ అభ్యున్నతే లక్ష్యంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్ని విధాలుగా కష్టపడుతున్నారని...... ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగు నెలల వ్యవధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టడం గొప్ప విషయమని జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి అన్నారు. గుడివాడ రూరల్ మండలంలోని రామనపూడి, తట్టివర్రు గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో కూటమి పార్టీల నేతలతో కలిసి శ్రీకాంత్, మురళి, టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ (నాని) పాల్గొన్నారు.ఈ సందర్భంగా రూ.21 లక్షల నిధులతో రామనపూడిలో,రూ.25 లక్షల నిధులతో తట్టివర్రు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకాంత్, మురళి, రామకృష్ణ భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. పల్లె పండుగ కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల్లో జరిగిన సభల్లో నాయకులు మాట్లాడారు. గత ప్రభుత్వం కేవలం సంక్షేమానికి పరిమితం అయితే....కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా ప్రాధాన్యత ఇస్తుందని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా గుడివాడలో 20 ఏళ్లుగా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగకపోవడం బాధాకరమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. చక్కటి విజన్ ఉన్న వెనిగండ్ల రాము ఎమ్మెల్యేగా రావడం ప్రజల అదృష్టమని..... ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగు నెలల వ్యవధిలోనే గుడివాడ రూరల్ మండలంలో 10 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు నిర్వహిస్తుండడం గొప్ప విషయమని నాయకులు కొనియాడారు. పల్లె పండుగ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, రామునపూడి సర్పంచ్ మీగడ ప్రేమ్ కుమార్, తట్టివర్రు సర్పంచ్ నిర్మల కుమారి, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గుంటూరు గజేంద్ర, తాసిల్దార్ కోటేశ్వరరావు, ఎండిఓ విష్ణు ప్రసాద్, పంచాయితీ డి ఈ రవి , ఏఈ పి ఆర్ సూరిబాబు ఆర్డబ్ల్యూఎస్ ఏఈఅట్లూరి వెంకటేశ్వరరావు.రామనపూడి గ్రామ టిడిపి నాయకులు సూరపనేని రామకృష్ణ, రంగయ్య, అశోక్.తట్టివర్రు గ్రామ టిడిపి నాయకులు కైలా కాళిదాసు ,కైలా రంజిత్ కుమార్ ,సాంబశివరావు రవికిరణ్, ఫణి ,వెంకటేశ్వరరావు, దుర్గ, రవికిరణ్ , పలు ప్రభుత్వ శాఖల అధికారులు ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నకరికల్లు మండలం లో విస్తృతంగా పర్యటించిన పల్నాడు జిల్లా కలెక్టర్



జనసముద్రంన్యూస్,అక్టోబర్ 18, పల్నాడు జిల్లా, నకరికల్లు మండలం.

పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు శుక్రవారం నకరికల్లు మండలంలో విస్తృతంగా పర్యటించారు. తొలుత మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, నరసింగపాడు ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తరగతి గదుల ను, పరిసరాల ను ఆహ్లాదకరమైన వాతావరణం లో ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని సూచించారు. ఆర్వో ప్లాంట్ మంచినీటి వసతిని పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన మంచి నీటిని అందించాలని ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను పరిశీలించడం మరియు మధ్యాహ్న భోజన పథక స్టాక్ ని పరిశీలించి పలు సూచనలు సలహాలు అందించారు. తదుపరి నరసింగపాడు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి కేంద్రములో అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రములో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను పరిశీలించారు. అందుబాటులో ఉన్న పరికరాల పని తీరును పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. అనంతరం నరసింగపాడు లోని అంగన్ హవాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.






## పల్నాడు రాయల్ వైన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 18, పల్నాడు జిల్లా, మాచర్ల.

పట్టణంలో పల్నాడు రాయల్ వైన్స్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి , మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ,మాచర్ల మున్సిపాలిటీ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, మాజీ ఎంపీపీ మద్దిగపు పెద్ద వెంకట్రామిరెడ్డి, మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, అన్వర్ భాష, రామాటాకీస్ జానీ మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గువ్వలచెరువులో నయగారా జలపాతాన్ని తలపిస్తున్న వర్షపుధార

రామాపురం రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18



రామాపురం మండలం గువ్వల చెరువులో మూడు రోజుల నుంచి కురిసిన వర్షాల కారణంగా కొండపై నుంచి జాలువారు తున్న ఉదృత వర్షపు నీరును చూడటానికి చుట్టు పక్కల ఉన్న పల్లెవాసులకు, రోడ్డుపైన వెళ్లే ద్విచక్ర వాహరదాలకు, ముఖ్యంగా యువతకు, మరి ముఖ్యంగామందు బాబులకు కొండపై నుంచి వస్తున్న వర్షపునీటి ధార మా అందరికీ మరో చిన్న నయాగారా జలపాతంలా కనిపిస్తోందని వారందరూ చెప్పుకుంటు న్నారు అక్కడికి చాలామంది పర్యాటకులు వస్తూ ఉండడం, దారిన వెళ్లే చూపులను ఆకర్షిస్తూ ఉండడం వలన ఆ స్థలం వద్దకు వెళ్లి ప్రజలు పులకరించి పోతున్నారు పాఠశాలలకు కూడా తుఫాన్ కారణంగా సెలవులు ఇవ్వడం వలన కుటుంబ సమేతంగా పిల్లలతో అక్కడికే భోజనాలు తెచ్చుకొని. ఉత్సాహంగా గడుపుతున్నారు నీటిదార దగ్గరికి దారి సరిగా లేకపోవడం వలన పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారు, అధికారులు స్పందించి దారి ఏర్పాటు చేసినట్లయితేఇంకా ఎక్కువమంది వచ్చిపర్యాటక ప్రాంతంగా మారుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు



## మానస వైన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 18, పల్నాడు జిల్లా, మాచర్ల.

పట్టణంలోని అన్నపూర్ణ లాడ్జి వద్ద శుక్రవారం నూతన మానస వైన్స్ షాప్ ఓపెన్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ కి మరియు చంటి కి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.




## ఇంటర్ విద్యార్థులు పరీక్ష ఫీజ్ కట్టుకోండి

లక్కిరెడ్డి పల్లె రిపోర్టర్, రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18

ఇంటర్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపునకు ఇంటర్మీడియట్ విద్యా మండలి షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 21 నుంచి వచ్చే నెల 11 వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపింది. అలాగే రూ.1,000 ఆలస్య రుసుముతో నవంబర్ 20లోగా కట్టొచ్చని వెల్లడించింది. ఈ గడువు తర్వాత ఇక అవకాశం ఉండదని స్పష్టం చేసింది. ఇంటర్ ఎగ్జామ్స్ ప్రైవేట్గా రాసేవారు రూ.1,500తో వచ్చే నెల 30లోగా, రూ.500 పెనాల్టీతో నవంబర్ 30లోగా ఫీజు చెల్లించవచ్చు.

## :ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.18.



గుడ్లవల్లేరు మండలంలో పల్లె పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే.....రూ.78 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాము గత ప్రభుత్వం దోపిడికి ప్రాధాన్యతనిస్తే.... కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేసేందుకు ప్రాధాన్యతనీస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడ్లవల్లేరు మండలంలోని చినగొన్నూరు, పురిటిపాడు, కట్టవాని చెరువు, శేరిదగ్గుమిల్లి,కూరాడ గ్రామాల్లో, నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో రూ.78.78 లక్షల నిధులతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాము భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. గ్రామ గ్రామాన ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాల్లో రూ.78.78 లక్షల రూపాయలతో చెయ్యనున్న.... అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాము శంకుస్థాపనలు చేశారు. పర్యటనలో భాగంగా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో ప్రజలందరికీ మంచి రోజులు వచ్చాయన్నారు. గత అరాచక వైకాపా ప్రభుత్వ పాలనతో విరక్తి చెందిన ప్రజలు...... చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ ప్రజా విజయం సాధించారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మరియు గుడివాడలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే పాలన సాగుతుందని ఎమ్మెల్యే రాము అన్నారు. గత ఐదేళ్ల వైకాపా హయాంలో నత్తనడక పాలన సాగితే..... చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృతంలోని కూటమి ప్రభుత్వం బుల్లెట్ వేగంతో ప్రజాహిత పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే రాము అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ , తాసిల్దార్ లోక రాజు ఏఈ పి ఆర్ నాగేశ్వరరావు, ఎంపీడీవో సారధి, డిఈపిఆర్ రవి, టిడిపి నాయకులు కొడాలి రామరాజు. జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ సాయన పుష్పవతి చిన్నగున్నూరు టిడిపి నాయకులుసాయిన ప్రసాద్,తోటపూల ఆనంద్ కుమార్ వాసు విజయకుమార్ ,వల్లూరి మోహన్రావు, పురిటిపాడు టిడిపి నాయకులు కాగిత నరేంద్ర ,బొర్రా జై ప్రసాద్ , బొర్రా శ్రీనివాసరావు,మధుసూదన రావు ,శివరామకృష్ణ ,నరేష్ బుర్ర,కట్టమని చెరువు టిడిపి నాయకులు ఈడే మోహన్ ,బెజవాడ వెంకయ్య,కరీం, శేరిదగ్గు మిల్లి టిడిపి నేతలు జన్ను లక్ష్మీ తులసి రామలక్ష్మి ,%జీ%.శివకుమార్, ఆదిశేషు ,వెంకటేశ్వరరావు ,చాట్ల భాస్కరరావు కూరాడ గ్రామ టిడిపి నేతలు నవాబు ,రంజిత్ , బాస రామచంద్ర ప్రసాద్ ,రాంబాబు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, కూటమి పార్టీల శ్రేణులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరులో.. "నయర పెట్రోల్ బంకు".. వారికి వాహనదారులంటే అంత చులకనా..??

**కల్తీ పెట్రోల్, నీళ్లు పాచి కలిసి ఉన్న పెట్రోల్ ని..!!వాహనదారులకి అమ్మడం..!!వాహనాలన్నీ నిల్చుపొవడం**

**వాహనదారులు ఓనర్ కి ఫోన్ చేస్తే, నిర్లక్ష్య సమాధానాలు చెప్పడం..!! మీరు ఏ అధికారులకు చెప్పుకున్నా నన్ను ఏమి చేయలేరు.. అంటూ వాహనదారుల్ని బెదిరించడం..**








అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 18 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైల్వే కోడూరు పట్టణమునందు సిద్దేశ్వర థియేటర్ ఎదురుగా.. " నయర పెట్రోల్ బంక్ లో "( మల్లి కొండ పెట్రోల్ పంపు) వాహనదారులు పెట్రోల్ పట్టించు కుంటే.. "నీళ్లు మరియు పెట్రోల్ కలిసి ఉన్నా పెట్రోల్ పట్టడం జరిగినది".. ఈ విధంగా పట్టడం వలన వాహనదారులు, దూరప్రాంతాలు పోయేవారు, తన వాహనాలు నిలిచిపోయి చాలా ఇబ్బంది పడ్డారు. అందులో కొంతమంది వాహనదారులు 200 మీటర్లు 300 మీ,,లొ తన వాహనాలు నిలిచిపోయి. వారికి పెట్రోల్ బంక్ వాళ్ళ మీద డౌట్ వచ్చి మరల పెట్రోల్ బంకు వద్దకే తను వాహనాలను తీసుకొచ్చి వాటర్ బాటిల్ లో పెట్రోల్ పట్టిస్తే..! అందులో కల్తీ అయిన వాటర్ మరియు పాచి ఉండడం గమనించిన వాహనదారులు బంకు ఓనర్ కి ఫోన్ చేస్తే.. నిర్లక్ష్యమైన సమాధానాలు చెపుతూ.. ఉండడం జరిగినది, దాదాపుగా వాహనదారులు రెండు గంటల సేపు అక్కడే వేచి ఉన్నారు.. అయినను పెట్రోల్ బంక్ ఓనర్ స్పందించలేదు. వాహనదారులు రిపోర్టర్లకు ఫోన్ చేయగా రిపోర్టర్ అక్కడ పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ ఉండగా.. పెట్రోల్ బంక్ ఓనర్ రిపోర్టర్ కి ఫోన్ చేసి నీకు అక్కడ ఏం పని...!! నువ్వెందుకు ఉండావు..!! ఫోటోలు వీడియోలు ఎందుకు తీస్తున్నావ్ అని బెదిరించడం కూడా జరిగినది, తర్వాత ఎమ్మార్వో కి మరియు జిల్లా అధికారులకి వీడియోలు. ఫొటోస్, వాహనదారులు పడుతున్న ఇబ్బందిని తెలియజేయడం తో, వారు వచ్చి పరిశీలించి మూసివేయడం జరిగినది.. అంతేకాక వాహనదారులకి పెట్రోల్ బంకువారే వాహనాలని మెకానిక్ సర్వీస్ సెంటర్ తీసుకెళ్లి వారే రిపేర్ చేయించి వాహనదా రులకు ఇవ్వాలని సూచనలు ఇచ్చారు.. ఏది ఏమైనప్పటికీ వాహనదారులు పెట్రోలు పట్టించుకోవాలంటే వాళ్ల వాహనాల్లో లీటర్ బాటిల్ గాని, టూ లీటర్ బాటిల్ గాని ఉంచుకొని మొదట బాటల్లో పట్టించుకుని బాగుందో బాగాలేదు గమనించి ఆ తరువాత పెట్రోల్ ట్యాంక్ లో పోసుకోవడం మంచిది అంటూ అక్కడికి వచ్చిన వాహనదారులు చెప్పుకొచ్చారు. దయచేసి జిల్లా అధికారులు ప్రతి ఒక్క పెట్రోల్ బంక్ ని పరీక్షించి వాటిలో ఏమన్నా లోపాలు ఉన్నా బంకులకి లైసెన్సును రద్దు చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుకుంటున్నారు..

## మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి 19/10/2024 (శనివారం) పర్యటన వివరాలు


జనసముద్రంన్యూస్, అక్టోబర్18, పల్నాడు జిల్లా, మాచర్ల.



ఉదయం గం।।10:30 ని।।ల రెంటచింతల గ్రామంలోని ఆంజనేయస్వామి మాన్యంలో జాతీయ ఉపాధి హామీ పథకం సి.సి రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమం.ఉదయం గం।।11:00 ని।। పాల్వాయి గేటు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం సి.సి రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమం. మధ్యాహ్నం గం।।12:00 ని।। అడిగొప్పల గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం సి.సి రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమం. మధ్యాహ్నం గం।।1:00 ని।। దుర్గి పట్టణంలో జాతీయ ఉపాధి హామీ పథకం సి.సి రోడ్ల శంఖుస్థాపన.మధ్యాహ్నం గం।।1:30 ని।। మాచర్ల పట్టణంలో నూతన దాల్ మిల్లు అసోసియేషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరవుతారు.మధ్యాహ్నం గం।।2:00 ని।। మాచర్ల పట్టణంలో మంజుల వారి నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరవుతారు.

## ఆకాశంలో అద్భుత దృశ్యం భూమికి దగ్గరగా చంద్రుడు

జనసముద్రం న్యూస్ వెల్దుర్తి అక్టోబర్ 18



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల పరిధిలోని ప్రజలకు ఆకాశంలో చంద్రుడు కనువిందుగా కనిపించారు. సాయంత్రం 6:40 నిమిషాలకు చంద్రుడు కోపంతో ఉన్నట్లు ఎర్రగా పెద్దగా దర్శనమిచ్చారు. మరల ఏడు గంటల సమయంలో పసుపు రంగుతో శాంతించినట్లు దర్శనమిచ్చారు. అయితే అయితే పౌర్ణమి ఘడియల్లో భూమికి 90 శాతం దగ్గరగా సూపర్ మూన్ దర్శనమిస్తుందని సూపర్ మూన్ బ్లూ మూన్ గా కనిపిస్తుందని భారీ పరిమాణంలో కనిపిస్తాడు చంద్రుడు నాలుగు పౌర్ణమిలో మూడు పౌర్ణమిలో గురువారం బ్లూమూన్ ఏర్పడుతుందని బ్లూ మూన్ అంటే నీలం రంగులో మాత్రం కనిపించదు, ఈ దృశ్యాన్ని మండల ప్రజలు చూసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నపిల్లలయితే సంతోషంతో కేరింతలు కొట్టారు. ఈ దృశ్యానికి సంబంధించి అమెరికన్ అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ విషయాలను పేర్కొంది.




## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 18 :- స్థానిక బోనకల్ మండల రెవిన్యూ కార్యాలయం నందు శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు, చెక్కులు పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బోనకల్ మండల తహసిల్దార్ ఉన్నావ్ పున్నం చందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్, రమాదేవి, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, గుగులోతు పంతు, మండల నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ ఆనంద ఆశ్రమంలో దేవి శరన్నవరాత్రులు 16వ రోజు పండగ నిర్వహించారు

జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

స్థానిక దొనకొండ మండలంలోని విరాట్ నగర్ లో గల ఆనంద ఆశ్రమంలో దేవి శరన్నవరాత్రులు 16వ రోజు పండగ సందర్భంగా ఉభయ దాతలు సేవా కార్యక్రమంలో పాల్గొన్న మహిళ మూర్తులు శ్రీ మహాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చన చేశారు తదనంతరం పూజలో పాల్గొన్న ఉభయ దాతలకు సేవా కార్యక్రమంలో పాల్గొన్న మహిళ మూర్తులకు శ్రీ భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు నవరాత్రులలో అమ్మవారి పూజలో పూజించి అలంకరించిన పసుపు కుంకుమ అక్షింతలు హోమ భస్మం అమ్మవారికి అలంకరించిన 22 చీరలు జాకెట్లు అమ్మవారు ప్రసాదంగా వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు మహిళామూర్తులు ఎంపీపీ బోరి గొర్ల ఉషా మురళి దంపతులు పిచ్చిరెడ్డి రమాదేవి దంపతులు అంకాల బంగారయ్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు



## ఘనంగా గ్రామలలో పల్లె "పండుగ కార్యక్రమం" హాజరైన ప్రభుత్వ అధికారులు,టీడీపీ నాయకులు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18 ( పామిడి రూరల్ )

అనంతపురం జిల్లా, పామిడి మండల పరధి లో ఉన్నటువంటి సొరకాయలపేట గ్రామనికి రూ.5 లక్షలు మరియు కండ్లపల్లి సిసి రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు గ్రామల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశారని, వాటిని గ్రామ సమస్య లకు సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువల నిర్మాణాలు చేపట్టి గ్రామ అభివృద్ధి కి తోడ్పాడాలని చూచించారు. ఈ కార్యక్రమం లో పామిడి ఎంపీడీఓ తేజోష్ణ, ఈఓఆర్డి,పామిడి మండల కన్వీనర్ ముసలిరెడ్డి, సొరకాయలపేట సర్పంచ్ నాగేశ్వరరెడ్డి ,వీరారెడ్డి పంచాయతీ సెక్రటరీ, మరియు గ్రామ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు కలిశారు.

# ప్రభుత్వ దావఖానలో నవజాత శిశువు మృతదేహంపై వీడని మిస్టరీ నేడు డిసిహెచ్ విచారణ

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి












హుజురాబాద్: హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి బాత్రూంలో గురువారం రాత్రి లభ్యమైన నవజాత శిశువు మృతదేహం సంఘటనపై మిస్టరీ నేటికీ వీడలేదు. ఈ విషయంపై శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారులు సందర్శించి విచారణ జరిపారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రాత్రి ఎమర్జెన్సీ వార్డు పక్కన ఉన్న బాత్రూంలో నవజాత శిశువు మృతదేహం లభ్యమయింది విధితమే. మృతదేహం ఉన్న విషయాన్ని బాత్రూం వెళ్లిన మహిళలు చూసి డ్యూటీ డాక్టర్ రమేష్ కు ఫిర్యాదు చేయడంతో ఆయన సూపర్టెండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డికి, ఆర్ఎంఓ సుధాకర్ రావులతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆసుపత్రికి వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించి సి సి ఫుటేజ్ లను స్వాధీనం చేసుకున్నారు. వీటి ఆధారంగానే విచారణ జరుపుతున్నామని త్వరలోనే అసలు విషయం బయటపెడతామని పోలీసులు తెలుపుతుండగా, ఆసుపత్రి సిబ్బంది హస్తముందో ఏమోనని భయాందోళనకు పలువురు గురవుతున్నారు. శిశువు మృతదేహం లభ్యంపై వైద్యాధికారుల విచారణ గురువారం రాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువు మృతదేహం లభ్యం కావడంపై శుక్రవారం డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఆఫ్ హాస్పెటల్ సర్వీసెస్ చంద్రశేఖర్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, సూపర్టెండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి ఆసుపత్రిలోని వైద్యులను సిబ్బందిని అధికారులను విచారణ జరిపారు. వారి విచారణలో స్పష్టమైన విషయం బయటపడక పోవడంతో పోలీసులకు సిసి ఫుటేజ్ తో ఫిర్యాదు చేశారు. పోలీసుల సమగ్ర విచారణలో నిజానిజాలు త్వరలోనే వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. వీడని మిస్టరీ హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో మరుగుదొడ్డిలో నవజాత శిశువు మృతదేహం లభ్యం కావడంపై రెండు రోజులు గడిచిన మిస్టరీ విడలేదు. తమకు ఈ సంఘటనతో ఎలాంటి సంబంధం లేదని ఆసుపత్రి వర్గాలు పేర్కొంటుండగా, బయటి నుండి వచ్చి ఆసుపత్రిలో మృతదేహాన్ని వేసే అవసరం ఎవరికి ఉంటుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రిని బదనాం చేయడానికి కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని వైద్యులంటుండగా ఆసుపత్రిలో సరైన నిర్వహణ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆస్పత్రిలో సీసీ కెమెరాలు ఉండగా కొన్ని పని చేస్తుండగా, మరికొన్ని పని చేయడం లేదని అందుకే దీనిని ఆసరగా తీసుకొని, బయట నుండి వచ్చి ఆసుపత్రిలో మృతదేహాన్ని వేసి ఉంటారని ఆస్పత్రి వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే బయట నుండి వేస్తే వెంటనే దానిని క్షణాల్లో గుర్తించే అవకాశం ఉంటుంది. అయినప్పటికీ మృతదేహాన్ని బయట నుండి తెచ్చి ఆసుపత్రి వాష్ రూమ్ లో వేసే ధైర్యం ఎవరికి ఉంటుంది అన్న ప్రశ్నకు జవాబు దొరకడం లేదు. ఈ వ్యవహారంలో ఆసుపత్రిలోని కొంతమంది వ్యక్తుల ప్రమేయం ఉందని బయట ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా ఆస్పత్రి నిర్వాహకుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుండగా.. పోలీసుల సమగ్ర విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సెక్రటేరియట్ ముట్టడి అడ్డుకున్న పోలీసులు.

**- ఓయూలో జక్కని సంజయ్ కుమార్ అరెస్టు.**

**- ఎక్కడి అక్కడ జిల్లాల నుంచి కదిలిన నేతల అరెస్టు.**

**- రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాడు.**

**- విద్యా వ్యవస్థను నాశనం చేయడమే రేవంత్ రెడ్డి ధ్యేయమా ?.**

**- బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్**





జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17

రాష్ట్రంలో విద్యావ్యవస్థను నాశనం చేయడం, పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడం, విద్యాసంస్థలను భ్రష్టు పట్టించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, అందుకే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకుండా గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ 7600 కోట్లు బకాయిలు పెట్టి విద్యావ్యవస్థను కుంటుపడడానికి ఉద్దేశపూర్వకంగా పనిచేస్తున్నారని, గత సంవత్సర కాలంగా గురుకులాలకు ఫుడ్ ప్రవిషన్ బిల్లులు ఇవ్వకుండా గురుకులాలకు తాళాలు వేసే పరిస్థితి ఎదురవుతుందని ఈ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం రోజు బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఛలో సెక్రటేరియట్ పిలుపునిచ్చారు, దానికోసం ఓయూ నుంచి బయలుదేరిన నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి ఓయూ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే విద్య వ్యవస్థను కుంటూ పడిస్తుందని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తాము శాంతియుతంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి జిల్లాల నుంచి వస్తున్న నాయకులను అడ్డుకొని అరెస్టు చేశారని, వారితో పాటు తమని కూడా అరెస్టు చేశారని ఇది హేయమైన చర్య యని కనీసం విద్య శాఖకు మంత్రిని నియమించకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న క్రమంలో విద్యార్థులకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గతంలో బాసర, నిజం కాలేజి, నల్గొండలో వసతి గృహాల విద్యార్థినులు నీటి కోసం, కనీస వసతులు కల్పించడం కోసం రాత్రి పగలు నిరసన చేసిన దుస్థితి నెలకొందని, గురుకుల పాఠశాలలకు అద్దె చెల్లించక పాఠశాలలకు తాళాలు వేస్తున్న దుస్థితి నెలకొందని, చివరకు విద్యార్థుల ఫీజు బకాయిలు 7600 కోట్లు ఉన్న కారణంగా డిగ్రీ, పిజి, వృత్తివిద్య కళాశాలలు అప్పులు తెచ్చి నడుపుతున్న పరిస్థితులలో వారు ఇక కళాశాలలు నడపలేక చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 4 రోజులు బంద్ పాటించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు సిగ్గుచేటని అన్నారు, గత సంవత్సర కాలంగా విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్ బకాయిలు సైతం విడుదల చేయలేదని, స్కాలర్షిప్ తో విద్య కొనసాగించే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత 5రోజులుగా ఫీజు బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం జరుగుతున్న ముఖ్యమంత్రి స్పందించకపోవడం ఏమిటని, బీసీ సంక్షేమ శాఖ స్పష్టమైన హామీ ఇవ్వకుండా కళాశాలల యాజమాన్యాలను బెదిరింపులకు గురి చేసిందని ఈ రోజు ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి జిల్లాల నుంచి వస్తున్న నాయకులను అడుగడునా అడ్డుకుంటున్నరని ఎన్ని నిర్బంధాలు చేసిన విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ నాయకులు చెరల వంశీ నేత, రేవెల్లి అజయ్, పంజల రేవంత్ గౌడ్, అనిల్ యాదవ్, కముని రాజు, దేవునూరి సంపత్ తదితరులను అరెస్టు చేశారు.




# శక్తి అభియాన్" జాతీయ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

**- నిజమైన మార్పును సృష్టించాలనే ఉద్దేశ్యంతో ఉన్న మహిళలు 'శక్తి అభియాన్'లో చేరాలి:రాహుల్ గాంధీ**

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన శుక్రవారం ఢిల్లీలోని జవహర్ భవన్ లో "శక్తి అభియాన్" జాతీయ కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ,ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి జిల్లా యూనిట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క,వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఇందిరా ఫెలోషిప్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ మహిళలకు సాధికారత కల్పించడం,రాజకీయాల్లో వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించడం, సమానత్వం మరియు మార్పు వైపు మార్గం సుగమం చేయడం లక్ష్యంగా భారతీయ యువజన కాంగ్రెస్ నేతృత్వంలోని "శక్తి అభియాన్",ఇందిరా ఫెలోషిప్ పని చేస్తుందని తెలిపారు.ఒక సంవత్సరం క్రితం,మేము రాజకీయాల్లో మహిళల గొంతులను పెంపొందించే లక్ష్యంతో 'ఇందిరా ఫెలోషిప్'ని ప్రారంభించామని తెలిపారు.నిజమైన మార్పును సృష్టించాలనే ఉద్దేశ్యంతో ఉన్న మహిళలు 'శక్తి అభియాన్'లో చేరాలని కోరారు.




# సీఎం సహాయనిది చెక్కును అందచేసిన గాలం వెంకన్న యాదవ్

దామరచర్ల మండలం.అక్టోబర్ 18.(జనసముద్రం న్యూస్):

దామరచర్ల మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీకి చెందిన రావుల లింగమ్మకి మంజూరు అయిన 26000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దానవత్ కిషన్ నాయక్ తో కలిసి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందచేశారు,అనంతరం గాలం వెంకన్న యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక గొప్ప వరం లాంటిదని మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాయకత్వంలొ అభివృద్ధి చెందుతుందని పైరవిలకు తావు లేకుండా సంక్షేమ పథకాలు ఇంటింటికి అందుతాయని అన్నారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ వున్నారు.





# విద్యుత్తు చార్జీల రద్దు కోసం ధర్నా

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 18,ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని, కొయ్యలగూడెం సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం పార్టీ శ్రేణులు.ట్రూఆప్ సర్దుబాటు విద్యుత్తు చార్జీలురద్దు చేయాలని మండలం సిపిఎం కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం కొయ్యలగూడెం సబ్స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు.సిపిఎం పార్టీ మండల కన్వీనర్ శుక్లబోయిన రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు గతప్రభుత్వం ట్రూఆప్ విద్యుత్ చార్జీలు మోటార్లకు మీటర్లు ఏర్పాటుపై రైతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చిందన్నారు. ప్రతిపక్షంగా ఉన్న జగన్ ప్రభుత్వం పై ప్రజల మీద భారాలను మోపుతుంది మా ప్రభుత్వం వస్తే మేము పెంచమని హామీ ఇచ్చిన ఇండియా కూటమి ఈరోజు అదే బాణీలోలోనే నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మోటర్లకి మీటర్లు బిగిస్తూ చిన్న సన్నా రైతులకు భారం పెంచిందన్నారు. ఈరోజు స్మార్ట్ మీటర్లు ఇంటింటికి పెట్టటానికి సిద్ధం చేస్తున్న కూటమి ప్రభుత్వాని సర్దుబాటు విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని పెంచిన కరెంట్ రేట్లు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. డిమాండ్లతో కూడిన పత్రాన్ని ఏవో కి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ శివకుమార్, మర్రి త్రిమూర్తులు, మర్రి సుబ్రహ్మణ్యం, ఉద్దాటి వెంకన్న గోపి, తదితరులు పాల్గొన్నారు

# చెరువులో పడి యువకుడు మృతి

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 18,



ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం సరిపల్లి సమీపంలో చెరువులో పడి మృతి చెందిన మడకం సురేష్ మృతదేహం చెరువులో పడి యువకుడు మృతి చెందిన ఘటన సరిపల్లి పంచాయతీ పరిధిలోని హుకుంపేట చెరువు లో సంభవించింది. వీఆర్వో అడపా రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం బుట్టాయిగూడెం మండలం నూతిరామన్న పాలెం గ్రామానికి చెందిన మడకం సురేష్ (30) శుక్రవారం ఉదయం చెరువులో చేపల పట్టడానికి వచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో చెరువులోకి దిగినపుడు ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందాడు. అవివాహితుడైన సురేష్ మృతితో ప్రమాద స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు తీవ్రమైనవేదన చెందారు. తండ్రి బజారి వద్ద వాంగ్మూలం తీసుకున్నట్లు వీఆర్వో తెలిపారు.

# మహిళలకు మద్యం షాపులు సనాతన ధర్మమా

**– ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మాజీ ఎమ్మెల్యే బాలరాజు సూటి ప్రశ్న.**

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 18,



ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలోని పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, మహిళలకు మద్యం షాపులు కేటాయించడం సనాతన ధర్మమా అంటూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో సూటి ప్రశ్న సంధించారు. మహిళలు ఉద్యోగ,రాజకీయ, సంస్థాగతంగా పురుషులతో సమానంగా తమను పరిగణించాలి అని ఉద్యమించారే కానీ ఏనాడూ మద్యం షాపులు కేటాయించాలి అంటూ ఏ ప్రభుత్వాలను అడగలేదు అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం మహిళలకు మద్యం షాపులు కేటాయించడం వారి రాజకీయ సంకుచిత ధోరణికి నిదర్శనం అన్నారు. మున్ముందు అనధికారికంగా వీధికొక బెల్టు షాపును ఏర్పాటు చేసే ఉద్దేశంతో ఉన్న ప్రభుత్వానికి అమాయకులైన మహిళలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తుందన్నారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో పురుషులతో సమానంగా మహిళలకు నామినేటెడ్ పదవులు జగన్మోహన్ రెడ్డి కేటాయించి తోబుట్టువులు లాంటి మహిళలకు విలువనిచ్చారన్నారు. ఉప ముఖ్యమంత్రి ఇటీవల ఓ సందర్భంలో ఐయామ్ యాన్ అన్అపోలోజిటిక్ సనాతన హిందూ (నేను నిరాధారమైన సనాతన హిందువుని) అని పేర్కొన్న మాటలకు అసలు ఆయనకు అర్థం తెలుసునా అని ఎద్దేవా చేశారు. ఓవైపు చేగువేరా శిష్యుడిని అంటారు, మరోవైపు గద్దర్ కి అనుచరుడిని, చలం కవితలకు అభిమానిని అంటూ అర్థం కానీ మాటలు మాట్లాడడం ఉపముఖ్యమంత్రికే చెల్లింది అన్నారు. నిజంగా మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే త్వరలో ప్రకటించే అన్ని నామినేటెడ్ పోస్టుల భర్తీలో వారికి పురుషులతో సమానంగా సముచిత స్థానం ఇవ్వాలి అని ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి అని బాలరాజు డిమాండ్ చేశారు.




# దామ్య తండలో ఉచిత కంటి వైద్య శిబిరంను ప్రారంభించిన లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ రొయ్యూరు సురేష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18

మానుకోట జిల్లా కురవి మండలం దామ్య తండా గ్రామపంచాయతీలో శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని నిర్వహించారు. దామ్య తండా గ్రామపంచాయతీలో ఆరు తండాలు కలవు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ రొయ్యూరు సురేష్, సిపిఐ మండల నాయకులు బానోత్ లింగ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోయ్యురు సురేష్ మాట్లాడుతూ గిరిజన తండాలలో ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకొని, శ్రీ సత్య చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు ఉచితంగా క్యాట్ రాక్ ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నారు కావున శ్రీ సత్య చారిటబుల్ కమిటీ హాస్పిటల్ వారికి సహకరించి, ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ను విజయవంతం చేయండి. ఈ దామ్మె తండా గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ రొయ్యూరు సురేష్, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజర్ ధారావత్ బాలు నాయక్, డి ఓ ఏ సహాయ కంటి వైద్యులు అంగోత్ అఖిల్, తండా నాయకులు బానోత్ లింగ్యా నాయక్, బానోత్ దాము నాయక్, నవీన్ నాయక్, బానోత్ గణేష్ నాయక్, హేమ నాయక్, పంచాయతీ కార్యదర్శి జగన్, ఏఎన్ఎం శ్రీమతి, తాట్యా తండా మాజీ సర్పంచ్ రమేష్ నాయక్, వాంకుడోత్ రమేష్, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ పిఆర్ఓ భూక్య మోహన్ నాయక్, ఆశ, గ్రామపంచాయతీ సిబ్బంది, తండా ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘోరం.. బాత్రూంలో ఆడ శిశువు మృతదేహం






జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 18) హుజురాబాద్. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో మొన్న గర్భిణీల ప్రసవ వేదన విషయం మరవకముందే మళ్లీ నేడు ఓ ఘోర సంఘటన గురువారం రాత్రి వెలుగులోకి వచ్చింది.గుర్తు తెలియని మహిళ ఆసుపత్రి ఎమర్జెన్సీ విభాగం పక్కన ఉండే మహిళల మరుగుదొడ్ల వద్ద అప్పుడే అబార్షన్ చేసిన మృత ఆడ శిశువును బాత్రూం లో వదిలేసి వెళ్లడం కలకలం సృష్టించింది.సుమారు 9:30 ప్రాంతంలో గుర్తు తెలియని మహిళ బాత్రూం లోపలికి వెళ్లి అక్కడే అబార్షన్ చేసి తీసిన శిశువును వదిలేసి వెళ్లడం బాత్రూం వెళ్లిన మహిళల కంటపడింది.దీంతో ఈ విషయం డ్యూటీ వైద్యుడు డాక్టర్ రమేష్ దృష్టికి తీసుకురాగా వారు పరిశీలించి పోలీసులకు, వైద్యాధికారులకు సమాచారం ఇచ్చారు.అయితే ఆ మృత శిశువు ఏక్కడిదోనని..మా ఆస్పత్రిలో ఏలాంటి డెలివరీలు కానీ అబార్షన్ కానీ చేయలేదని,వేరే ఎక్కడినుండో తీసుకువచ్చి గుర్తు తెలియని వారు ఇక్కడ వదిలేసి ఉంటారని డ్యూటీ వైద్యుడు డాక్టర్ రమేష్ తెలిపారు. ఈ విషయం తెలియగానే పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు సంఘటన స్థలాన్ని పరిశీలించి సిసి ఫుటేజీల ఆధారంగా విచారణ జరుపుతున్నారు.ఏది ఏమైనప్పటికి హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో అబార్షన్ చేసి బయటకు తీసిన మృత ఆడ శిశువును బాత్రూంలో వదిలేసి వెళ్లడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఎక్కడో అబార్షన్ జరిగితే హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చి బాత్రూంలో వదిలేసి వెళ్లవలసిన అవసరం ఎవరికీ ఉంటుంది?లేదా ఇదే ఆసుపత్రిలో అబార్షన్ చేసి ఉంటే శిశువు మృతదేహాన్ని తీసుకువచ్చి బాత్రూంలో వదిలేయవలసిన అవసరం ఎందుకు ఉంటుంది. ప్రతిదీ కూడా దావకానలోని సీసీ కెమెరాలల్లో కనిపిస్తుందని,సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు సమగ్ర విచారణ జరిపితే త్వరలోనే అసలు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది



## బేతోలులో ఘనంగా ఉర్సు ఉత్సవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18 మహబూబాబాద్ మున్సిపాలిటీ అర్బన్ 6వ వార్డు బేతోలు గ్రామంలో ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా 11వ ఉర్సు సందర్భంగా కందిల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ముస్లింలు జరుపుకుంటారు గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల నుంచి 11 వ చాదర్. సందల్. ఖందిల్. జెండాలను డీజేతో డప్పు సప్పులతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారులో మహబూబ్ సుభాని దర్గాలో చాదర్. సందల్. ఖందిల్ ను జెండాలను ఉర్సు గుట్టపై తీసుకువచ్చి ప్రతిష్టించారు. శుక్రవారం హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా ఉర్సు ఉత్సవాలు గ్రామంలో ఉన్న ఉర్సు గుట్టపై ముస్లింలు మహబూబ్ సుభాని దర్గా వద్ద సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు (ఫాతిహా) యాటపోతు కందుర్లు చేసి మొక్కులు చెల్లించుకున్నారు ఉర్సు సందర్భంగా గౌసియా పాక్ దర్గా వద్ద ఉన్న జెండా గద్దె వద్ద ప్రార్థనలు (ఫాతిహా) కార్యక్రమం నిర్వహించి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఖందిల్ కమిటీ సభ్యులు షేక్ యూసుఫ్. షేక్ మస్తాన్. షేక్ మొయినోద్దీన్. షేక్ జబ్బర్ మియా. షేక్ ఖాదర్ బాబా. షేక్ జావిద్. షేక్ పాషా. షేక్ షరీఫ్. షేక్ ఇమామ్ . షేక్ ఆఫ్రిద్ . షేక్ ఖాజా పాషా. షేక్ రహీం. షేక్ ఇమ్రాన్. షేక్ సోహేల్ బాబా. షేక్ సల్మాన్ . షేక్ జానీ. పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లో అంతరాయం

జనసముద్రం న్యూస్ భీమారం: భీమారం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం రోజున ఉదయం పదకొండు గంటల నుండి ఒంటి గంట వరకు సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు కావున ప్రజలు సహకరించవల సిందిగా భీమారం విద్యుత్ శాఖ ఏఈ శంకర్ తెలిపారు



## పారిశుద్ధ పనుల పర్యవేక్షణ

జన సముద్రం న్యూస్ జైపూర్: జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామపంచాయతీ నీ జైపూర్ మండలం పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు శుక్రవారం రోజున సందర్శించారు ఈ సందర్భంగా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని గ్రామపంచాయతీ సెక్రెటరీ నీ ఆదేశించారు అలాగే గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు చేశారు వారి వెంట అధికారులు నాయకులు ఉన్నారు



## గ్రామాలలో మంచినీటి సౌకర్యాలపై నాణ్యత పరిణామాలపై అవగాహన

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

భువనగిరి మండలంలో గ్రామ మంచి నీటి సహాయకుల శిక్షణ లో భాగంగా శుక్రవారం మంచినీటి నాణ్యత , కనీస మంచినీటి లో ఉండవలసిన పరిమాణాల పై అవగాహన కల్పించడం జరిగింది ఈట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా భువనగిరి ఎంపిడిఓ శ్రీనివాస్ ,ఆర్ డబ్లూయస్ డీ ఈ ఈ ప్రశాంత్ కుమార్ ,ఆర్ డబ్లు యస్ సహాయక కార్య నిర్వాహక ఇంజనీర్ గుండురావు మరియు ల్యాబ్ సిబ్బంది ఝాన్సీరాణి,రాజు, భువనగిరి మండల గ్రామపంచాయతీ సిబంది తదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జలయజ్ఞం

### మెయిన్ కెనాల్ నుండి గొలుసుకట్టు కాల్వలతో చెరువులను నింపేందుకు కృషి

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో సుమారు 25 రోజుల నుండి లిప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ప్రతి చెరువు ప్రతి ప్రాజెక్టు ప్రతి కాలువ తిరుగుతూ జలయజ్ఞం కొనసాగిస్తున్నారు..తుర్కపల్లి మండలం గంధమల్ల నుండి ప్రారంభమైన ఈ జలయజ్ఞం కార్యక్రమం సుమారు 25 రోజులు పాటుగా ఆలేరు నియోజకవర్గం నలుమూలల నీరు ప్రవహించేందుకు కృషి చేశారు.. ఈ సందర్భంలోనే శుక్రవారం ఈరోజు యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి దాతరపల్లి వద్ద కాల్వలను సందర్శించారు. జంగంపల్లి వద్ద డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ఏర్పాటు చేయడంతో దాతర పల్లి,రాళ్లజనగం,గొల్లగుడిసెలు,యాదగిరిగుట్ట,వంగపల్లి,చోల్లేరు,మహబూబ్ పేట గ్రామం నుండి మోటకొండూరులోని బిక్కెరు వాగు వరకు ఈ నీటిని పంపించేందుకు,అదేవిధంగా తుర్కపల్లి మండలంలోని సంగ్య తాండ,తోకచేరువు కి నీటిని పంపే పైప్ లైన్ ని సందర్శించారు. అనంతరం మల్కాపూర్ గ్రామ శివారులో కాల్వ వద్ద డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ఏర్పాటు చేయడం తో మల్కాపూర్, ఇప్పటికే నిండిన తోకచెరువు నుండి మల్లాపూర్,సైదాపూర్, మాసాయిపేట,మైలార్ గూడెం, రామాజీపేట,తాళ్ల గూడెం,వరకు అధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో మ్యాపును పరిశీలిస్తూ చెరువులు నింపేందుకు కృషి చేస్తున్నారు, ఈ సందర్భంగా



ఆలేరు నియోజకవర్గం లోని రైతులందరూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు..

# అంతర్రాష్ట్ర గొలుసు దొంగను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ మరియు సిసిఎస్ పోలీసులు 1

### దొంగతనాల కేసులలో 20.9 తులాల బంగారు వస్తువులు స్వాధీనం

### వీటి విలువ ,14,63,000/-




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18

మహబూబాబాద్ పట్టణంలో గత కొంత కాలంగా వరుస చైన్ స్నాచింగ్ లు జరుగుతున్నందున ప్రజలు భయభ్రాంతు లకు గురవుతున్నారని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చెన్నయ్య అడిషనల్ ఎస్పీ క్రైమ్స్ వారి పర్యవేక్షణలో మహబూబాబాద్ డి.ఎస్.పి ఎన్ తిరుపతిరావు ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ మరియు సి సి ఎస్ పోలీసులు 4 బృందాలుగా ఏర్పడి తేదీ 18.10.2024 న ఉదయం 0600 గం,లకు వాహనాలు తనిఖీ చేయుచుండగా మహబూబాబాద్ ఇల్లందు రోడ్ ఆర్తి గార్డెన్ దగ్గరలో ఒక వ్యక్తి అనుమానస్పదంగా బయ్యారం వైపు నుండి మహబూబాబాద్ వైపు కు హీరో స్పెండర్ బైకు పై వస్తూ పోలీసు వారిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా వెంబడించి పట్టుకోవడం జరిగింది,అతని యొక్క వివరాలు:ఆంగోతు విక్రమ్ తండ్రి పేరు ఏసు, వయస్సు: 31 సం, కులం: లంబాడ, వృత్తి: డ్రిల్లింగ్ మిషన్ వర్క్ / రామాలయం ఎదురుగా, బయ్యారం, మహబూబాబాద్ జిల్లా,వివరాల్లోకి వెళితే ఆంగోతు విక్రమ్ తన తల్లిదండ్రులతో కలిసి 2013 వరకు ఖమ్మం లో ఉండేవాడు. ఆ తర్వాత విక్రం తల్లి దండ్రులు గార్ల బయ్యారం కు షిఫ్ట్ అయ్యారు, దాంతో విక్రం కిరాయి ఇంట్లో ఉంటూ డిగ్రీ చదువుతున్న సమయంలో సెల్ ఫోన్ లో ఆన్ లైన్ బెట్టింగ్ ఆడటం అలవాటు అయి డబ్బులు పోగొట్టుకొని అప్పులైనాడు, తిరిగి డబ్బులు ఎలా సంపాదించాలని సెల్ ఫోన్ ఫేస్ బుక్ లో చైన్ స్నాచింగ్ సిన్లు చాలాసార్లు చూసి, తను కూడా అలాగే చైన్ స్నాచింగ్ లు చేసి డబ్బులు సంపాదించి,




అప్పులు తీర్చి తిరిగి ఆన్ లైన్ బెట్టింగ్ లు ఆడుతూ జల్సాలు చేస్తూ బ్రతుకుదాం అని ప్లాన్ చేసుకొని గత సంవత్సరం నుండి తన తండ్రి యొక్క హీరో స్పెండర్ ప్లస్ బైక్ పై ఖమ్మం మరియు మహబూబాబాద్ జిల్లాల ఏరియాలో తిరుగుతూ ఒంటరిగా వెళ్లే మహిళల మెడలలో ఉన్న బంగారు వస్తువులను లాక్కొని దొంగతనాలు చేసినాడు. గొలుసు దొంగతనాలకు వెళ్లేటప్పుడు ఎవరు గుర్తుపట్టకుండా తమ బైక్ యొక్క నెంబర్ ప్లేట్ ను తొలగించి ముఖానికి మాస్క్ ధరించి చైన్ స్నాచింగ్ లు చేసినాడు, ఇప్పటివరకు మహబూబాబాద్ పట్టణంలో కృష్ణ కాలనీ లో ఒకటి, బ్యాంకు కలోనీలో రెండు, కంకర బోడు ఏరియా లో ఒకటి చొప్పున మొత్తం 4, ఖమ్మం టౌన్ ఏరియాలో 7 గొలుసు దొంగతనాలు చేసినాడు, తాను దొంగిలించిన బంగారు వస్తువులను ఎవరికైనా అమ్ముకునేందుకు తమ స్పెండర్ బైక్ పై మహబూబాబాద్ కు వస్తుండగా మహబూబాబాద్ ఆర్తి గార్డెన్స్ వద్ద పోలీసు వారు పట్టుకోవడం జరిగింది, స్వాధీనపరచుకున్న వస్తువుల వివరాలు:1) 22.4 తులాల బంగారు వస్తువులు,2) హీరో స్పెండర్ ప్లస్ బైక్,3) ఒప్పో స్మార్ట్ ఫోన్ -01 (వీటి మొత్తం విలువ రూ. 14,63,000/-) మరియు4) మణప్పురం గోల్డ్ లోన్ నందు తాకట్టు లో ఉన్న బంగారు వస్తువులు 33 గ్రా, మార్కెట్ విలువ 5.2,31,000/- (మొత్తం బంగారు వస్తువుల యొక్క మార్కెట్ విలువ రూ.16,94,000/-)ఇతనిపై సస్పెక్ట్ షీట్ మరియు పీడీ యాక్ట్ కూడా పెట్టి నిఘా పెంచడం జరుగుతుంది.కావున ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మీ ఏరియాలలో అనుమానాస్పదంగా తిరిగినట్లయితే వెంటనే డయల్100 కి కాల్ చేయవలెను, ఈ కేసులో విశ్వసనీయ సమాచారం సేకరించి నేరస్తులను పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ సీఐ పి.దేవేందర్ సిసిఎస్ ఇన్స్పెక్టర్ హతీరం నాయక్, ,సీసీఎస్ ఎస్ ఐ..ఎస్ కె తహర్ బాబా ., ఎస్సై బి. విజయ్ కుమార్ సిబ్బంది బిసి లు ఎస్.నరేష్, కె బాలు మరియు హెచ్ జి హెచ్ . మధుసూధన్ రెడ్డి లను శ్రీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఐపీఎస్ అభినందించినారు.

## లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షేపార్డ్, బేరా సొసైటీ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ బానోత్ కాశీరాం నాయక్

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18 మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ఏపూర్ గ్రామంలో ఇటీవల విష జ్వరాల బారిన పడి అనారోగ్యానికి గురైన గ్రామ ప్రజలకు ప్రతి కుటుంబానికి డా,, రోయ్యూరి సురేష్, లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షేపార్డ్ %డ% బేరా సొసైటీ వారి సహకారంతో ఎన్టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్న నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికి న్యూట్రీషియన్ జ్యూస్ కిట్టు, బియ్యం, పప్పు, బిస్కెట్ ప్యాకెట్లు, తదితర సామాగ్రిని అందించుటకు ముఖ్య అతిధిగా హాజరై గ్రామ ప్రజలకు న్యూట్రీషియన్ కిట్లను ప్రజలకు అందజేసిన సిఐ బానోత్ కాశీరామ్ నాయక్. ఈ సందర్భంగా సిఐ బానోత్ కాశీరామ్ నాయక్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్, %డ% బేరా సొసైటీ వారు ఏపూరు గ్రామ ప్రజలకు సహాయం చేయడానికి ముందుకు రావడం చాలా ఆనందకరమని లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షేపార్డ్, %డ% బేరా సొసైటీ వారు వరద బాధిత కుటుంబాలకు చేదోడువాదోడుగా ఉంటూ ఎంతో మంది పేద ప్రజలకు ఎనర్జీ ఫుడ్ ను అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ డాక్టర్ లయన్ రోయ్యూరు సురేష్, %డ% బేరా సొసైటీ ప్రతినిధులు ఏపూరి గ్రామ ప్రజలకు విషజ్వరం బారిన పడ్డ వారికి ఎనర్జీ ఫుడ్డును అందిస్తూ గొప్ప కార్యక్రమం చేయడం శుభ సూచికమని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షిస్తూ



వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపూరు గ్రామ పెద్దలు బానోత్ చందా, వాంకుడోత్ చందూలాల్, వాంకుడోత్ గోపీనాథ్, భానోత్ ఈశ్వర్, కొండాపురం సుధాకర్, అజ్మీరా ఈశ్వర్, వంకుడు భధ్య, భయ్యా మల్లేశం, భానోత్ తరుణ్, సిద్దు, రాకేష్, లోకేష్, భగత్ సింగ్, అధ్యరామ్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బాధితున్ని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోషల్ వర్కర్ గంధం సైదులు

మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్

ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న బాధితుని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోషల్ వర్కర్ గంధం సైదులు కోరారు. గత వారం రోజుల క్రితం మునగాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన ఎల్ సైదులు అనే వర్కర్ కరెంట్ షాక్కు కరెంటు షాక్ కు గురై తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందటం బాధాకరమన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇంటింటికి విరాళాల సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే ఐదున్నర లక్షలకు పైగా చికిత్స కోసం ఖర్చు పెట్టారని తమ ఇంటి స్థలాన్ని కొదవ పెట్టి ఆసుపత్రిలో రెండు లక్షల కట్టారని మెరుగైన వైద్యం చేయాలంటే మరో ఐదు లక్షల వరకు ఖర్చు అవుతున్నందున ప్రాణదాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లంజపల్లి శ్రీను, పంది జాన్,నాగార్జున,లంజపల్లి, నాగేశ్వరావు,లంజపల్లి, లాజరు,దానెల్, ఆనందు,లింగయ్య పల్లెటీ,ఎం భగత్ వెంకటేష్,రవి తిరపయ్య, సుమంత్, జాన్ సుందర్



## కౌన్సిలర్ పంగరెక్క స్వామి ఆధ్వర్యంలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి జిల్లా కేంద్రంలోని 8వ వార్డులో కౌన్సిలర్ పంగ రెక్క స్వామి ఆధ్వర్యంలో దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు.వార్డులో అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లతో కలియతిరిగిన కౌన్సిలర్.నీటి నిల్వ ఉన్న వాటర్ సంపులు,కుండీలు,నీటి తొట్టిలను పరిశీలించారు.నిల్వ ఉన్న నీటిని మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు.విష జ్వరాలకు కారణమయ్యే దోమల నివారణకు మున్సిపల్ అధికారులు,సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు.వారం రోజులకు ఒకసారి నీటితొట్టిలను శుభ్రపర్చుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్ వైజర్ డా.భాషీరద్దిన్,ఏ యన్ యమ్.తార,ఏ యన్ యం ప్రేమలత ఆశా వర్కర్ ఇందిరా జ్యోతి,అంగన్వాడీ టీచర్ నాగమణి,సబితా గోపాల్,పావని,విజయ,లక్ష్మి,అనిత,ఆశీఫ్,రమేష్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# యూనిటీ ఫార్మసీ కళాశాల అధ్యాపకులకు అవార్డులు

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.18,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:




జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఈనెల విశాఖపట్నంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో సిద్వి సొసైటీ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సంస్థ వారు ఉపాధ్యాయులైన రాజీవ్,ప్రియాంక మరియు సాహితీ రెడ్డిలను వివిధ అవార్డులతో పురస్కరించినారు.రాజీవ్ కి బెస్ట్ టీచర్ అవార్డు,ప్రియాంక కి బెస్ట్ ఉమెన్ ఎడ్యుకేషనిస్ట్ అవార్డు మరియు సాహితీ రెడ్డి కి యంగ్ రీసర్చర్ అవార్డు ప్రధానం చేసారు.ఇట్టి అభినందన సభలో కళాశాల చైర్మన్ శ్రీ ప్రభాకర్ రెడ్డి,డైరెక్టర్ పల్లె గోవర్ధన్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, కళాశాల ఏ.ఓ శ్రీమతి సునీత,బోధన బోతనేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపినారు.

# పెండింగ్ స్కాలర్ షిప్ మరియు ఫీజు రీయంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి -బి.యస్.ఫ్. ఐ విద్యార్థి సంఘం డిమాండ్

**- ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యంతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలి-**
**- కత్తి నాగబాబు కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు**



మునగాన ప్రతినిధి జనసముద్రం న్యూస్

రాష్ట్రంలో గత మూడు ఏళ్ల నుండి రూ.6వేల కోట్లకు పైగా పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు కత్తి నాగబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీ యంబర్స్మెంట్ విడుదల చేయాలని ముఖ్యంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ఫీజు రీ ఎంబెర్స్మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో ప్రైవేటు డిగ్రీకళాశాలలయాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారని కళాశాలలో పని చేస్తున్న లెక్చరర్ జీతాలు ఇవ్వలేక సతమతమవుతున్నారని కళాశాల భవనాల అద్దెలు చెల్లించకపోతున్నారని

కళాశాలలు మూసివేసుకునే పరిస్థితి వస్తుందని దాని ద్వారా విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. వెంటనే ప్రభుత్వంస్పందించిప్రైవేటుడిగ్రీకళాశాలలయజమాన్యాల తో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని వెంటనే స్కాలర్షి షిప్ ని పంపించాలని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 18:





మల్కాజిగిరి నియోజకవర్గం,నేరేడ్ మేట్ డివిజన్ కు చెందిన రాజ్ కిరణ్ ,విఘ్నేష్ గౌడ్ ల చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 28500 , 60000 రూపాయల చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన చేతుల మీదగా క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ యం.బి.సి.కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, రావుల అంజయ్య, కరంచంద్, జి .కె హనుమంతరావు,మధుసూదన్రెడ్డితదితరులుపాల్గొన్నారు.

# ఎనర్జీ డ్రింక్స్, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించిన భూక్య ప్రవీణ్.

### నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి .





జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గంధంపల్లి గ్రామంలో పలు గవర్నమెంట్ స్కూల్లో ఎనర్జీ డ్రింక్స్ బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు స్కూల్ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థుల్ని స్కూలుకు పంపిస్తున్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఎన్ జి ఎస్ స్వచ్ఛంద సంస్థ వారు అందించిన ఎనర్జీ డ్రింక్స్ ను తీసుకోవడం ద్వారా పిల్లలకు శక్తి పెరుగుతుందని తెలియజేశారు ఈ సందర్భంగా ఎన్ జి ఎస్ స్వచ్ఛంద సంస్థ వారికి విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాగర్లమూడి బొమ్మగంటి రాంబాబు, చల్ల సురేష్, బోడ సాయి అన్నపూర్ణ, సతీష్, మహేష్, శ్రీను తదితరులున్నారు.

# కవిసామ్రాట్ విశ్వనాధునికిఘన నివాళులు

జనసముద్రంఅక్టోబర్ 18బ్యూరో చీఫ్
మధురమైన తన కవితల ద్వారా కవితా ప్రేమికులతో పాటు పండి తపామరులను సైతం రంజింపజేసి కవి సామ్రాట్ బిరుదును పొందిన మహాకవి, రామాయణ కల్పవృక్ష సృష్టికర్త తెలుగువారి అభిమాన కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారి వర్ధంతి సందర్భంగా కవి తాసార్వభౌమునికి ఘన నివాళులు సమర్పిస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్ శర్మ తెలిపారు.

గతంలో మన పాలకులైన బోజుడు, శ్రీకృష్ణదేవరాయలు మొదలగువారు కవులను కళాకారులను పోషించి ఆదరించిన విధంగానే ప్రస్తుత ప్రభుత్వాలు కూడా కవులను, కళాకారులను గౌరవించాలని తద్వారా మన కళలు అభివృద్ధి చెందుతాయని రవికుమార్ శర్మ పేర్కొన్నారు.

# జ్ఞాన సరస్వతి దేవాలయం నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 18:
ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జ్ఞాన సరస్వతి దేవాలయం నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు శుక్రవారం ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి ఆలయ చైర్మన్ గా కోకల హరీష్ కమిటీ సభ్యులుగా రాఘవేంద్ర చారి, గోపీనాథ్, బాలస్వామి, మంగమ్మ, శ్రీకాంత్, బుచ్చిబాబు, ల చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, ఉమేష్ సింగ్, బి కె శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ, సంతోష్ రాందాస్, పివి సత్యనారాయణ, సందీప్ గౌడ్, రఘు యాదవ్, కన్నెమల్ల నాగరాజు, సురేష్ సింగ్, వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్, బాలరాజు యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంటలో బిజెపి సభ్యత్వ ముఖ్య కార్యకర్తల సమావేశం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జిల్లా
జమ్మికుంట మండలం లోని నాగం పేట గ్రామంలో బిజెపి సభ్యత్వ సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మరియు జమ్మికుంట మాజీ జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రపంచంలో అతిపెద్ద సభ్యత్వ నమోదు చేసిన రాజకీయ పార్టీ కేవలంబిజెపి పార్టీ అనివారు కొనియాడారు.2024 సంవత్సరం సభ్యత్వానికి సంబంధించిన కరీంనగర్ జిల్లా ముందు స్థానం ఉందని వారు సందర్భంగా పేర్కొనడం జరిగింది. అందులో భాగంగా




జమ్మికుంట మండలం కూడా ముందువరుసలో ఉండాలని కార్యకర్తలకు ఉద్దేశించి వారు మాట్లాడారు. జమ్మికుంట మండలంలోని 20 గ్రామపంచాయతీలో 38 బూతుల గాను ప్రతి బూతుకు 200 చొప్పున సభ్యత్వాలు నమోదు చేయవలసిందిగా ముఖ్య కార్యకర్తలకు ఆదేశించడం జరిగింది.

ఈనెల 24 తారీకు వరకు అనుకున్న సభ్యత్వం చేరువ కావాలని వారు పేర్కొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, మండల కన్వీనర్ పుల్లూరు ఈశ్వర్, యంగల లింగమూర్తి, రావుల సంపత్, కట్కూరి నరసింహారెడ్డి, నాగపురి విక్రమ్, నిమ్మల శంకర్, గాజుల తిరుపతి, కనబోయిన సమ్మయ్య, తోడి గణేష్, పుట్టాల మల్లేష్, గోవింద కొమురయ్య, మేడిపల్లి సమ్మయ్య, గుడ్ల రాజు మరియు అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలి

**- పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి**
**- టిజిఎస్పి చైర్మన్ మహేందర్ రెడ్డి**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ త్రీ పరీక్షల నిర్వహణపై చైర్మన్ మహేందర్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్,సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు,

ఈ సందర్భంగా టిజిఎస్పి చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రభుత్వం, అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే గ్రూప్ త్రీ,టూ, పరీక్షలు నిర్వహణకు యంత్రాంగం పూర్తి సిద్ధంగా ఉండాలని, స్ట్రాంగ్ రూములను సిద్ధం చేయాలని, రూట్ మ్యాప్ ల ప్రకారంసిబ్బందినినియమించి,ఎలాంటిపవాంఛనీయసంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు, మూడు పెపర్స్ లకుగానూ నవంబర్ 17, తేదీన ఉదయం, సాయంత్రం, రెండవ రోజు, 18,న ఉదయం ఒక్క పేపర్లకుపరీక్షలునిర్వహించడం.జరుగుతుందన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో (21) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో మహబూబాబాద్ డివిజన్ (13) తొర్రూరు డివిజన్ (8) ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా 7704, మంది పరీక్షలకు హాజరవుతున్నారని,

ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్, రెవెన్యూ, ఆర్టిఓ సంబంధిత శాఖల సిబ్బందితో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని పరీక్షల నిర్వహణకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని టీజీఎస్పీ చైర్మన్ కు తెలిపారు,

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూర్, ఆర్డీవోలు అలివేలు,నరసింహారావు, జెఎన్టియూ ప్రిన్సిపల్ బలరాం నాయక్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 12 గంటలైనా నన్ను ప్రశ్నించే వాడే లేడు అంటున్నా వ్యవసాయ అధికారి

**- అన్నదాతలకు అండగా నిలవాల్సిన అధికారులు ఎక్కడ..?**
**- నకిలీ విత్తనాలపై సమగ్రమైన చర్యలు తీసుకోవాలి..**

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో 12 గంటలైనా వ్యవసాయ అధికారి కార్యాలయం మూతపడి తాళాలు వేసే ఉన్నాయి
రాష్ట్రంలోఎడతెరిపిలేకుండాకురిసిన వర్షాలకు, పంటలన్నీ ఆగమాగం అయి రైతులకు తీవ్ర నష్టాలు సంభవించాయి.అలాంటి ఈ సమయంలో అన్నదాత ఆరుగాలం కష్టం చేసి పండించే పంటలకు నకిలీ పురుగుమందు నకిలీ విత్తనాలు ఇచ్చి దళారులు దండిగాదోచుకుంటున్నారని సమాచారం ఇవ్వడానికి ఇక్కడికి వచ్చిన రైతులకు వ్యవసాయ అధికారి కార్యాలయానికి తాళం వేసి ఉండడం అలాగే సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ఒక్కసారిగా ఆశ్చర్యపోయితమగోడుని ఎవరికి వెళ్లబుచ్చుకోవాలో అర్థం కాక గంటల సమయం వ్యవసాయ కార్యాలయంలో వేచి ఉన్న అధికారులు ఎవరూ రాకపోవడంతో రైతులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారని వారున్నారు. ఈరోజు సెలవు దినం కూడా కాదని,అయినా అధికారులు ఎందుకు కార్యాలయానికి రాలేదో అర్థం కావట్లేదు అని ఇలా






అధికారులు తమ విధులను దుమ్మా కొట్టడంపై స్థానిక రైతులు తీవ్రంగా మండిపడ్డారు. కొందరు రైతులు పంట నష్ట పరిహారం కోసం వస్తే మరి కొందరురైతులు,రుణమాఫీవిషయంలోకార్యాలయాల కు తరచూ వస్తూ వెళ్తుంటారని ఈ క్రమంలో అధికారులు అన్నివేళలా రైతులకు అందుబాటులో ఉండాలి తప్ప ఇలా కార్యాలయానికి తాళాలు వేసి ఉండడంఏంటనిపలువురురైతులుకోపోద్రికులయ్యారు. ఇదిలా ఉంటే కొంతమంది మధ్య దళారులు రబి పంట కోసం ఈ విత్తనాలు బాగుంటాయి ఆ విత్తనాలు బాగుంటాయని నమ్మబలికి అధిక రేట్లకు నఖిలి విత్తనాలను విక్రయిస్తు రైతులను అప్పుల కోరల్లో నెడుతున్నారు,

కాబట్టి అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని అన్నదాతకు అండగా,నిలిచి నకిలీ విత్తనాలను పురుగుమందులు అమ్మే వారిపై ఉప్పు పాదం మోపాలని రైతులు డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో పెద్ద వ్యవసాయం అంటే మొదటిగా గుర్తు వచ్చేది మొక్కజొన్న వ్యవసాయమే,అలాంటి మొక్కజొన్న నకిలీ విత్తనాల వలన తీవ్ర నష్టాలకు గురై చేనులో సగం పంటకంకులైతే సగం ఉత్త చొప్ప బెండ్లుగా పెరుగుతున్నాయి, ఇలా పెరగడం వల్ల రైతు పెట్టుబడి మొత్తం నీరుగారి పోయి చేసిన అప్పు తీర్చలేక వాటికి వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మన దేశం వ్యవసాయక దేశం అని ఎంతో గొప్పగా చెప్పుకునే మనం దేశంలో రైతులకు మాత్రం సరైన గౌరవం దక్కడంలేదు ఎక్కడచూసినానకిలీవిత్తనాలు,నకిలీపురుగుమందులు పెట్రేగిపోతున్నాయిఇప్పటికైనాప్రభుత్వంఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఈ నకిలీ విత్తనాల పై కట్టిన ఆంక్షలు పెట్టి సరైన చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతుకూలి సంఘం పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే కి మెమోరాండం ఇచ్చిన సిపిఎం నాయకులు..

దామరచర్ల మండలం.అక్టోబర్ 18.
(జనసముద్రం న్యూస్):
మండల కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమంలొ భాగంగా స్థానిక ఎమ్మెల్యేకి మండల సిపిఎం పార్టీ తరుపున ప్రజా సమస్యలపై మెమోరాండం ఇచ్చారు,ఇట్టి సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్ మాట్లాడుతూ మండలంలో కొన్ని సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ఆ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు,మండలంలోని ప్రభుత్వ భూములను మరియు వుడ్ ఆఫ్ భూములను సర్వేలు నిర్వహించి రైతులందరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని అలాగే మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు గుర్తించి అర్హులైన వారికీ నిరుపేద కుటుంబాలకు ఇల్లు,ఇళ్ల స్థలాలు ఇచ్చి మండల కేంద్రంలో మురుగు దొడ్లను ఏర్పాటు చేయాలనీ అన్నారు,యాదాద్రి పవర్ ప్లాంట్ కు అతి సమీపంగా ఉన్న నరసాపురం గ్రామ పంచాయతీని బాధ్యత గ్రామంగా తీసుకోని మండల కేంద్రంలొ వున్న రైల్వే స్టేషన్ ను పునరుద్దరించి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను 50 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు,మరియు అన్ని గ్రామాలలో ఐకెపి సెంటర్స్ ను వెంటనే ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని నరసాపురం దామరచర్ల



అడ్డరోడ్డు వద్ద రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి దామరచర్ల అద్దంకి నార్కెట్పల్లి హైవేపై డ్రైనేజీ నిర్మాణం చేసి అన్ని గ్రామాలలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలనీ అన్నారు,అన్ని గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లను వెంటనే మరమ్మత్తులు మరియు అన్ని గ్రామాలలో ఉండే పాఠశాలలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించి పిల్లలకి ఎటువంటి ఆరోగ్య సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అన్ని గ్రామాలలో అర్హులైన నిరుపేదల వారందరికీ ఇందిరమ్మ ఇల్లులను మంజూరు చేసి పవర్ ప్లాంట్ లో స్థానికులకు మరియు భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మండల కేంద్రంలోని ఎర్రనాం కాలనీలో డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలనీ కోరారు.వారి వెంట పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్,మండల కమిటీ సభ్యులు బైరం దయానంద్ వున్నారు.

# నేరస్థుల పై నిరంతర నిఘా ఉంచాలి

## సైబర్ క్రైమ్ బాదితులు కోల్పోయిన డబ్బు త్వరగా రీఫండ్ అయ్యే విధంగా చూడాలి.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా,జనసముద్రం న్యూస్ 18:
మహబూబాబాద్ జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్

నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించి జిల్లా లో గత నెలలో నమోదు అయిన యు ఐ కేసులు, గ్రేవ్ యు ఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ / ఎస్టి యు ఐ కేసులు, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, పిఓసిఎస్ఓ కేసుల పై సమీక్ష నిర్వహించారు.

**ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ.....**

అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులోఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రియ ఆధారాలతో దర్యాప్తు చేయాలి తద్వారా చట్టపరిధిలో నిందితులకి కఠినమైన శిక్షలు పడేలా చూడాలని అన్నారు. యూఐ కేసులను పెండింగ్ లేకుండ త్వరగ విచారణ చేపట్టి కోర్టు లో చార్జ్ షీట్ దాఖలు చెయ్యాలని ఆదేశించారు.

పోక్సో కేసులలో 60 రోజుల్లో పారదర్శకంగా విచారణ చేపట్టి కోర్టు లలో చార్జి షీట్ దాఖలు చెయ్యాలని ఆదేశించారు.

ప్రాపర్టీ నేరాలు జరగకుండ రాత్రి సమయాలలో గస్తీ నీ మరింత పకడ్బందీ గా తిరిగేటట్లు చూడాలని, పాత కేసులలో ఉన్న నిందితులను నిరంతరం గమనిస్తూ ఉండాలని సూచించారు.

ఉమెన్ మిస్సింగ్ కేసులలో ఏలాంటి కారణాలు ఉన్నప్పటికీ వారిని త్వరగా ట్రేస్ ఔట్ చేసి కుటుంబ సభ్యులకు అప్పగించాలని అన్నారు. ప్రజలు



ఆపదలో ఉపయోగించే డయల్ – 100 కాల్స్ పట్ల తక్షణమే నిర్ణీత సమయంలో స్పందించాలని , ఏలాంటి ఆలస్యం చేయకుండా సిబ్బంది లేదా అధికారులు సంఘటన స్థలానికి చేరి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతి పోలీస్ స్టేషన్లో పరిధిలో సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి ఉపయోగం ప్రాముఖ్యతపై పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చెయ్యాలని, పని చెయ్యని సిసి కెమేరాల ను పునరుద్ధరించాలని ఆదేశించారు.

సైబర్ బాధితులు కోల్పోయిన, హోల్డ్ చేయబడిన డబ్బును కోర్టు అనుమతులు పొంది త్వరగా బాధితుల ఖాతాలోకి చేరేవిధంగా కృషి చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు బోర్డ్ లు, సూచికలు, సైన్ బోర్డ్ లు, రేడియం బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు.మూల మలుపుల దగ్గర హెచ్చరికల బోర్డ్ లు , స్పీడ్ లిమిట్ బోర్డ్ లు ,ఏర్పాటు చెయాలన్నారు. ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాదాలు జరగడానికి గల కారణాలను గుర్తించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు.గ్యాంబ్లింగ్, గుట్కా ,గంజాయి




,పేకాట వంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు ఎట్టి పరిస్థితుల్లో తమ తమ పోలీస్ స్టేషన్ల పరిదిలో జరగకుండా చూడాలనీ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఓవర్ లోడ్ తో ప్రయాణికులను తీసుకెళ్లే వాహనాల పై కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

జిల్లాలో ముఖ్యమైన ప్రదేశాలను గుర్తించి సర్కిల్ సిబ్బంది తో నాకాబంది చేపట్టి భారీ వాహనాలను తనిఖీలు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విజబుల్ పోలీసింగ్లో భాగంగా వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించాలని సూచించారు.

అనంతరం జిల్లా లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను పోలీస్ అధికారులు, సిబ్బందికి రివార్డ్స్ అందించడం జరిగింది.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య గారు, సైబర్ క్రైమ్ డి.ఎస్పి శ్రీనివాస్ , మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, సీఐలు,జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, డిసీఅర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి,, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, సైబర్ సీఐ వెంకటేశ్వర్లు, అన్ని విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బేబీ పాండ్ విస్తరించడానికి నిధులు మంజూరు చేయండి.

## మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 18:
మల్కాజిగిరి నియోజకవర్గం, మల్కాజిగిరి డివిజన్ లో గల సఫిలగూడ లేక్ పార్క్ లో దాదాపు 59 లక్షల రూపాలతో చెప్పట్టిన బేబీ పాండ్ రిటైనింగ్ పనులను శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలిచడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రావణ మాట్లాడుతూ
త్వరలో పనులు పూర్తి చెయ్యాలని, పూర్తి స్థాయిలో లేక్ ని తీర్చిదిద్దడానికి మరి కొన్ని నిధులు అవసరమని, వెంటనే పాండ్ ను విస్తరించడానికి నిధులు మంజూరు చెయ్యాలని అధికారులను కోరడం జరిగింది.



కార్యక్రమంలో డి.ఈ మహేష్, ఏ.ఈ నవీన్, రమేష్, నాగయ్య, వేణు యాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా నిర్మించిన ఇంటి నిర్మాణమును మున్సిపల్ అధికారులు కూల్చివేయుట



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:ః
భువనగిరి పట్టణంలోని స్థానిక తాత నగర్ లోని ఇండియన్ గ్యాస్ ఆఫీస్ వద్ద సర్వే నం. 1065/A, ప్లాట్ నం. 15/1లో విస్తీర్ణం 216 స్కైరాడ్స్ లో భవన నిర్మాణ అనుమతులుపొందకుండా ఇల్లు నిర్మాణం చేసినటువంటి నక్కల పద్మావతి భర్త ఆంజనేయులు అనుమతులు లేని కట్టడాలను కూల్చివేసుకొనుటకు గాను నోటీసులు , స్పీకింగ్ ఆర్డర్ జారీ చేసిన వాటికి స్పందించనందకు గానుసదరు ఇంటి నిర్మాణమును మున్సిపల్ అధికారులు, పురపాలక సంఘ సిబ్బందిచే కూల్చివేయడం జరిగినదని మున్సిపల్ కమిషనర్ పత్రిక ముఖంగా తెలిపినారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ కూడా భవన నిర్మాత అనుమతులు పొందకుండా ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని, భవన నిర్మాణం పొందిన పిదపనే నిర్మాణాలు చేసుకోవాలని తెలిపారు.

# హైడ్రా పేరుతో 6 గ్యారంటీల పథకాలు పక్కత్రోవ పట్టించే ప్రయత్నం

**-రైతు రుణమాఫీ పై మంత్రుల పొంతన లేని మాటలు**
**-మహిళలకు బతుకమ్మ చీరలు ఎగ్గొట్టిన ప్రభుత్వం**

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 18 :- రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో 6 గ్యారంటీల పథకాలను ప్రజలకు అందించకుండా పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నాడని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మధిర బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మాయమాటలు చెబుతూ కాలం గడుపుతున్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ ఆ రైతుల ఖాతాలలో రుణమాఫీ జమ చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు కేవలం 30 శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. ఈ రుణమాఫీ పై ముఖ్యమంత్రి ఒక మాట చెబితే రాష్ట్ర వ్యవసాయ మంత్రి మరో మాట చెబుతూ కాలం వెళ్ళబుచుతున్నారన్నారు. రైతులకు అసలు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరుగుతుందా లేదా అన్న విషయంపై రైతుల్లో గందరగోళ పరిస్థితిని ప్రభుత్వం సృష్టించిందన్నారు. ప్రతి రైతుకు కెసిఆర్ ప్రభుత్వంలో ఎకరాకు పదివేల రూపాయలు రైతుబంధు ఇస్తుంటే,దానిని15000రూపాయలకుపెంచిఇప్పటివరకు ఒక్కరూపాయికూడారైతులకుపెట్టుబడిగాఅందించలేద న్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని



మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో వైభవంగా జరుపుకున్న బతుకమ్మ పండుగను ఈ ప్రభుత్వం లో మహిళలు జరుపుకోలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన చీరలు ఇస్తామని చెప్పి దసరా పండుగ నాటికి మహిళలకు బతుకమ్మ చీరలను అందించకుండాపండగపూటమహిళలను అవమానించిన పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రయోజనం లేని కార్యక్రమాలను చేపడుతూ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. నాటి కెసిఆర్ ప్రభుత్వానికి నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన తీరును ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాలప్రజలు ప్రభుత్వ పనితీరుపై మండిపడుతున్నారని రాబోవు రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, నాయకులు వేమూరి ప్రసాద్, కొనకంచి నాగరాజు, పారా ప్రసాద్, కొమ్మినేని ఉపేందర్, ఇటికాల శ్రీనివాసరావు, మూడవత్ సైదా మంగయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలును సందర్శించిన డి.ఐ.జీ మాధారపు సంపత్ కుమార్



మహబూబాబాద్. జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18
మహబూబాబాద్ సబ్ జైలును తెలంగాణ జైళ్ల శాఖ డీఐజీ మాధారపు సంపత్ కుమార్ శుక్రవారంనాడు సందర్శించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వచ్చిన డీఐజీ సంపత్ కుమార్ కు వరంగల్ జిల్లా సబ్ జైళ్ల అధికారి విజయ్ డేనీ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జైలు అంతా కలియతిరిగారు. ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలు, జైల్లో అమలు చేస్తున్న పద్ధతుల విషయాలను సబ్ జైలు జైలర్ మల్లెల శ్రీనివాసరావు డిఐజికి వివరించారు. జైల్లో పరిశుభ్రత, పచ్చటి వాతావరణం, ఖైదీల సంక్షేమం పట్ల డీఐజీ సంతృపి వ్యక్తంచేశారు. ఖైదీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్ జైలు అధికారులు డీఐజీ సంపత్ కుమార్ కు ఆత్మీయ సన్మానం నిర్వహించారు.
ఇంకా ఈ కార్యక్రమంలో జైలు ఉన్నతాధికారులు పట్టేం భిక్షపతి, సదా నిరంజన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పని లేని "గాబులు" లేని పోని "రోగాలు"

## స్వచ్ఛదనంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి – ఆరోగ్య పరివేక్షకుడు – లంకా కొండయ్య

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 18,
రోగం వచ్చినాక బాధపడే కంటే ఆ రోగం రాకుండా చూసుకొనుట మేలు" అని ఎందరో పెద్దలు మేధావులు చెపుతుంటారు. ఆరోగ్యమే మహాభాగ్యం, మన చేతుల్లోనే మన ఆరోగ్యం ఇవి ఆరోగ్య సమాజం కోసం ప్రతి ఒక్కరు నొక్కి చెప్పే మాటలు. కానీ కొంతమంది ప్రజలు తమ ఇంటి పరిసరాలపై దృష్టి పెట్టరు.



ఎందుకంటే నా ఇల్లు కాదు, ప్రక్కవారి ఇల్లు అంటారు. ప్రక్కన ఉన్న ఇంటి వారి పరిసరాలు శుభ్రంగా లేక పోయిన దోమలు పెరిగి ఆ బజారులో వున్న వారిని ముందు కుట్టి రక్తం పీలుస్తాయి.వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, పైలేరియా మొదలగు జబ్బులు ఈ సీజన్ లో దాడి చేస్తాయి అంటారు ప్రముఖ సామాజిక సేవకులు ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలు మేరకు పిహెచ్సి పరిధిలో ప్రతి శుక్రవారం మంగళవారం డ్రైడే కార్యక్రమం చేపడుతున్న క్రమంలో ఫీల్డ్ లెవల్లో పారా మెడికల్ సిబ్బంది ఇంటింటికి తిరుగుతున్నప్పుడు కొంతమంది ఇండ్లల్లో వాడని పాత గాబులు దర్శనం ఇస్తూ ఉంటాయి. ఎందుకంటే వర్షా కాలం ఈ రోజు నీళ్లు వంచి వదిలి పెడితే మరల వర్షం నీరు చేరి క్రిమి కిటకాలు పెరిగి మనకు రోగాలు వ్యాపించటానికి ఆస్కారం ఉన్నది.కనుక ఇల్లు విడిచి వలస వెళ్లే వారు ఎడ్ల కొట్టంలో ఉన్న పెద్ద కుడితి గాబు ఉపయోగం లేకపోతే బోర్లించటం మంచిది. గ్రామీణ పట్టణ ప్రాంతంలో ఇలా ఫీల్డ్ సిబ్బందికి కనిపించడం మేము వారిని చైతన్య పరుస్తూ సంపూర్ణ ఆరోగ్య అవగాహన చేస్తున్నాం.

ఇలాంటి సిమెంట్ గాబులు ఎవరి ఇంటిలో ఉన్నా జిపి, ఆరోగ్య సిబ్బంది, ఐకేపీ అంగన్వాడీ సిబ్బంది వచ్చినప్పుడు ప్రజలు సహకరించి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛధనం – పచ్చధనం కార్యక్రమంనకు ప్రతి ఒక్కరు సహకరించి ఆరోగ్య సమాజం కోసం జన జాగృతికి కృషి చేయాలి అని కొండయ్య వివరించారు.

# ప్రజల సమస్యల పై తక్షణమే స్పందించిన కార్పొరేటర్





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 18 అక్టోబర్
మల్కాజిగిరి నియోజకవర్గం,వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో గత కొన్ని రోజులు గా డ్రైనేజీ ఓవర్ ఫ్లో వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు కాలనీ వాసులు ఇచిన్న పిర్యాదు మేరకు వెంటనే స్పందించిన వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ వాటర్ వర్క్స్ ఏఈ కృష్ణ ప్రసాద్, తో కలసి కాలనీ లో పర్యటించి సమస్యను పరిష్కరించారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి, వారి టీమ్, బీజేపీ అధ్యక్షులు ఓం ప్రకాష్, గోపాల్, సాయి సురేష్, శ్రీకాంత్, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

# దండు మల్కాపూర్ లో ఘనంగా శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలు





జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18
చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి బోనాల జాతర సందర్భంగా గౌడ కులస్తులు అందరూ కలిసి స్వామివారికి నీళ్ల బిందెలతో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్ద గౌడ్ వరుగంటి శ్రీనివాస్ గౌడ్ , ముస్తాబుదారుల అధ్యక్షులు మునుకుంట్ల సుధాకర్ గౌడ్ , కంఠమహేశ్వర స్వామి గుడి ఛైర్మన్ కలగోని శ్రీధర్ గౌడ్ , బుర్ర స్వామి గౌడ్ , కలగోని అశోక్ గౌడ్ , బుర్ర ముత్యాలు గౌడ్ , మునుకుంట్ల నర్సింహ గౌడ్ , పబ్బు శ్రీనివాస్ గౌడ్ , బుర్ర విజయ్ గౌడ్ , బుర్ర శివ కుమార్ గౌడ్ , పల్లెకాడు దర్శన్ గౌడ్ , మునుకుంట్ల రాజు గౌడ్ , వరుగంటి మహేష్ గౌడ్ , కొండ శివ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఆకస్మిక తనిఖీ





చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 18:
చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ప్రజా పరిషత్ సీఈవో భువనగిరి గారు, ఈరోజు చౌటుప్పల్ మండల పరిధిలోని తుఫాన్ పేట రెసిడెన్షియల్ పాఠశాల యందు సందర్శించి వీరు పాఠశాల యొక్క విద్యార్థినుల హాజరు శాతము మరియు శానిటేషన్ తదితర ఇన్స్పెక్షన్ తో పాటుగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అక్కడే భోజనం చేసినారు ఆ తదుపరి పరిసర ప్రాంతమంతా శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పేసి సూచించడం జరిగింది. మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంలో కార్యాలయ ఈపిఆర్ మూమెంట్ చేయకుండా చూపకుండా అనధికారికంగా హాజరుకానందున వారికి మెమో జారీ చేయవలసిందిగా సూచించినారు. వీరి వెంట ఎంపీడీవో యాకూబ్ నాయక్ ఎంపీఓ అంజిరెడ్డి పర్యవేక్షకులువిజయ్ కుమార్ సంబంధిత పంచాయతీ కార్యదర్శి రెసిడెన్షియల్ స్కూలు ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళికి డీ ఏ లు ఇవ్వకపోతే ఇక ఉద్యమమే.

## కరీంనగర్ టీ అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ విజ్ఞప్తి.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి:18 అక్టోబర్
ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన 4 డీ ఏ లను దీపావళి పండుగ సందర్భంగా తక్షణమే ప్రకటించాలని లేని ఎడల ఉద్యమించాల్సి వస్తుందని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో తెలిపారు
ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ గత సంవత్సరం 2022 జులై నుంచి 2024 జనవరి వరకు మొత్తం 4 డీ ఏ లు బకాయిలు ఉండగా కేంద్ర ప్రభుత్వం మరో డీ ఏ 3'/, ను కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వెంటనే మన రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అనుసరించిడం లేదో అర్థం కావట్లేదున్నారు. ఇప్పుడైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయకుండా పెండింగ్ లో ఉన్న 5 డీఏ లు ఇచ్చి సప్లిమెంటరీ బిల్లులు, సరెండర్ , మెడికల్ బిల్లులు , జీపీఎఫ్ పార్ట్ ఫైనల్ , ఫైనల్ పేమెంట్, లోన్లు సకాలంలో వచ్చేటట్లు వెంటనే ప్రభుత్వం స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలపైన తగు నిర్ణయాలు తీసుకోని అమలు చేయాలని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలను పెడచెవిన పెట్టిందనే విషయం ఈ ప్రభుత్వానికి బాగా తెలుసని అన్నారు.
ఆ పరిస్థితులు తిరిగి పునరావృతం కాకుండా వెంటనే స్పందించి తగు నిర్ణయాలు తీసుకొని ఒక నిర్దిష్ట కాలపరిమితిలో ఇచ్చేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు.

# నూతన బోనకల్ ఎంపీడీవోగా రమాదేవి నియామకం

బోనకల్, మధిర నియోజకవర్గం,
ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 18:-
మండలం ఎంపీడీవోగా ఉన్నతాధికారులు ఆర్. రమాదేవిని నియమించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ఎంపీడీవోగా రమాదేవి బాధ్య తలు స్వీకరించారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీడీవో చెప్పారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రమాదేవిని మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, ఈ – పంచాయతీ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది, పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## హుజురాబాద్ శ్రీ హనుమాన్ దేవాలయం నూతన ధర్మకర్తల మండలికి నోటిఫికేషన్ విడుదల



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధిహుజురాబాద్:
హుజురాబాద్ పట్టణంలోని శ్రీ హనుమాన్ దేవాలయం కు నూతన ధర్మకర్తల మండలి నోటిఫికేషన్ ను దేవాదాయధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశానుసారం శుక్రవారం రోజున నోటిఫికేషన్ వెలువడినట్లు ఈవో సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా ఆసక్తి గల అభ్యర్థులు ధర్మకర్తల మండలి అప్లికేషన్ ఫారం నింపి 20 రోజుల లోగా సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ కి సమర్పించవలసింది గా ఆయన కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘటనపై ప్రయివేటు ఆసుపత్రుల పై అనుమానం కలుగుతోంది ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్

(జనసముద్రం న్యూస్ సైదాపూర్ మండలం)
హుజురాబాద్ ఎరియ ఆసుపత్రిలో గురువారం రోజున జరిగిన ఘటనలో ఎనిమిది నెలల పసిపిండం ఎమర్జెన్సీ వార్డులోని బాత్రూమ్ లో ఎనిమిది నెలల మృత అడ శిశు వును వదిలేసి వెల్లడం వెనకాల ప్రయివేటు ఆసుపత్రుల ప్రమేయం ఉన్నట్లుగా ఒక ప్రకటనలో ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్ అనుమానం వ్యక్తం చేశారు. డ్యూటీ లో ఉన్న డాక్టర్లుకు తెలియకుండా అదేవిధంగా అసుపత్రిలో ఎలాంటి ఒపి నమోదు చేసుకోకుండా మరియు సిసి కెమెరాల నిఘాలో కూడా ఇంతటి ఘటన జరిగిందంటే ఇది తప్పకుండా ఏదో రాజకీయ కుట్రనా?లేదా ప్రయివేటు అసుపత్రులు డబ్బులు దండుకొవడానికి ప్రభుత్వ ఆసుపత్రిపై భురద జల్లే కుట్రనా? అనేది తేలియకుండా ఉందని అయన అన్నారు. మొన్న గర్భిణీ స్త్రీల ప్రసవవేధన జరగకముందే ఈఘటనచోటుచేసుకోవడంఅనేది అనేక అనుమానాలకు తావిస్తోందని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు అందరూ కూడా హుజురాబాద్ నియోజకవర్గంలోహుజురాబాద్జమ్మికుంటలో ప్రయివేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్నవారేకావడం గమనార్హం కావున తక్షణమే సంబధిత అధికారులు మరియు పోలీసు



అధికారులు ఎరియ అసుపత్రిలో మరియు హుజురాబాద్ జమ్మికుంటలోని స్త్రీలవైద్య నిపుణుల అసుపత్రిలో సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల వంద ఊర్ల ప్రజలకు ప్రభుత్వ అసుపత్రిపై నమ్మకంపోకుండా చూడాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.

## వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలలు లేదా డబల్ బెడ్ రూంలు ఇవ్వాలి డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) హన్మకొండ,వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో వినతిపత్రం





జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్18:
వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ల తో సంబంధం లేకుండా,యూనియన్లు,మీడియాలకు అతీతంగా ఇండ్ల జాగలు లేదా డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలనే డిమాండ్ తో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) రాష్ట్రవ్యాప్తంగా పోరాడుతున్న విషయం తెలిసిందే.

ఈ క్రమంలో అన్ని జిల్లాల్లో డీజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పాదయాత్రలు చేపట్టడం,వినతిపత్రాలు ఇవ్వడం వంటి కార్యక్రమాలను చురుగ్గా చేపడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా హన్మకొండ,వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇండ్ల జాగలు లేదా డబుల్ బెడ్ రూంలు కేటాయించాలని పరిపాలన అధికారులకు వినతి పత్రం ఇవ్వనైనది.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోరుపాక రాజు,హన్మకొండ జిల్లా డీజేఎఫ్ అధ్యక్షులు కాసుల శ్రీనివాస్,వరంగల్ జిల్లా అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఆదిల్,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్ల శ్రీనివాస్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోలోజు రాంమూర్తి,జేపీఎఫ్రాష్ట్ర కో –కన్వీనర్ కె నరేష్,మొలుగు జిల్లా మాజీ అధ్యక్షులు చీకటి సతీష్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోశాల బిక్షపతి గౌడ్,ప్రధాన కార్యదర్శి మహ్మద్ అంజద్,ఉపాధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు,కోశాధికారి కందుకూరి కిరణ్ కుమార్,డీజేఎఫ్ సభ్యులుపెరుమాండ్లదయాకర్,నాగరాజు,హన్మకొండ, వరంగల్జిల్లాలడీజేఎఫ్ సభ్యులు అధికంగా పాల్గొన్నారు.

## దర్శి పంచాయతీరాజ్ డిఈ ఆదిశేషు గుండెపోటుతో మరణించడం బాధాకరం



దొనకొండ అక్టోబర్ 18 జనసముద్రం న్యూస్
డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. పంచాయతీరాజ్ ఉద్యోగిగా సేవలందిస్తూ ఇటీవల బదిలీపై దర్శికి వచ్చిన ఆదిశేషు దర్శి అభివృద్ధి పనులపై కూడా ఇటీవల తనతో చర్చించారని ఆయన మృతి చెందడం దురదృష్టకరమని అన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

H.O. Mobile : 9494184136
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## ప్రజా ప్రభుత్వంలో గురుకులాలకే పెద్ద పీఠ-ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి..

## విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు- ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ అక్టోబర్ 18
మహబూబాబాద్ జిల్లా,తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల& కళాశాల,మరియుమైనారిటీ సంక్షేమ వసతి గృహాన్ని అకస్మితకంగా తనిఖీ చేసిన లిస్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొన్ని , పాఠశాలలోని,సదుపాయాల,చెత్త,మరుగుదొడ్ల,నిర్వహణ,సిజనల్ జ్వరాలు,తీసుకోవలసిన జాగ్రత్తల పై గురించి,ఉపాధ్యాయులనుఅడిగితెలుసుకున్ని,విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న లిపాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి “హనుమాండ్ల యశస్వనీ ఝాన్సీ రేడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ



విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించాలని సూచించారు, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని,విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నానని, విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు, విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులను మందలించారు,సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత



పాటించాలన్నారు, తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులకు అధిక ప్రాధాన్యిస్తుందని తెలిపారు.బి
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంటమున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, బిజ్జలఅనిల్,ముఖ్యనాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రజా ప్రభుత్వం ఇది ప్రజల పాలన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి..

దామరచర్ల మండలం.అక్టోబర్ 18.
(జనసముద్రం న్యూస్):
మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై ప్రజా పాలన కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు,గ్రామ పంచాయితీ కార్యాలయంలో అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు,
అన్ని విభాగాల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు,ఇట్టిసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలా పనిచేసారు అనేది అవసరం లేదు అని ఇది ప్రజా ప్రభుత్వం ఈ ప్రజా పాలనలో అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఫిర్యాదులను స్వీకరిస్తూ వాటిని పరిష్కరించాలని అన్నారు,అలాగే నేటి నుంచి వారంలో ఒక రోజు ఏదో ఒక గ్రామ పంచాయితీ లో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని ప్రజలకు అందుబాటులో లేని పంచాయతీ కార్యదర్శిలపై కఠిన చర్యలుతీసుకుంటామని అన్నారు,ప్రస్తుతం గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేనందున కార్యదర్శులే బాధ్యతగా వ్యవహరిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని





అధికారులకు ఎటువంటి సమస్యలు ఉన్నా మాకు తెలియజేస్తే మేము ఉన్నత అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామని అన్నారు,అనంతరం ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు సేకరించి ఆయా సంబంధిత అధికారులకు అందజేశారు,అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తో కలసి ప్రజలతో,కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసివారినుంచి ఫిర్యాదులు సేకరించి ప్రజలు,రైతులు తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు జిల్లా కేంద్రానికి లేక నియోజకవర్గానికి రావడానికి ఇబ్బందులు పడకుండా మేమే ప్రజల్లోకి రావాలి అనే ఉద్దేశంతోఈకార్యక్రమంనిర్వహించడంజరుగుతుంద



ని ప్రజా పాలన కార్యక్రమం ప్రతీ వారం ఆయా మండలాలఅధికారుల సమక్షంలో కొనసాగుతుందని దామరచర్ల,అడవిదేవులపల్లి మండలాలలో గల అటవీ భూములలో వ్యవసాయం చేసుకునే రైతులకు కూడా త్వరలోనే పట్టాలు ఇప్పించేందుకు కూడా కృషి చేస్తున్నామని అన్నారు,అధికారులు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు అందరం కలిసి కట్టుగా పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి సాకారం అవుతుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





# గేమ్ ఛేంజర్ టీజర్ డేట్ ఛేంజ్

## దసరాకు కాదు...దీపావళికి అంటూ తమన్ పోస్ట్

రామ్‌చరణ్- శంకర్‌ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్' టీజర్ దసరాకు రావడం లేదు. దీపావళికి వస్తుందని తాజాగా దీనిపై సంగీత దర్శకుడు తమన్ పోస్ట్ పెట్టారు. టీజర్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దసరాకు టీజర్ రాలేదని నిరాశపడొద్దు ఫ్రెండ్స్. టీమ్ నిరంతరం ఆ పనుల్లోనే ఉంది. ప్రతినెలా ఒక లిరికల్ పాటను విడుదల చేయడం కోసం అన్ని పాటలకు లిరిక్స్ వర్క్ పూర్తి చేశాం. ఈ నెలలో అక్టోబర్ 30న ఒక పాట రానుంది. సినిమా డిసెంబర్ 20న కచ్చితంగా మీ ముందుకువస్తుంది' అని పోస్ట్ పెట్టారు. 'రా మచ్చా..' సాంగ్ వంద మిలియన్ల వ్యూస్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇక ఓ నెటిజన్‌కు రిప్లై ఇస్తూ.. దీపావళికి టీజర్ ఉంటుందన్నారు. 'దీని టీజర్ కోసం ఎంతోమంది ఎదురు చూస్తున్నారని మేం అర్థం చేసుకోగలం. ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. అవుట్‌పుట్ కోసం ఎక్కడా రాజీపడడం లేదు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయి. దసరాకు విడుదల కాకపోతే దీపావళికి టీజర్ ఉంటుంది. దీనికి సంబంధించిన అప్‌డేట్స్ నేను ఎప్పటికప్పుడు అందిస్తుంటాను. మీరంతా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా' అని అన్నారు. 'గేమ్ ఛేంజర్' విషయానికొస్తే.. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్.



# వెంకీ మూవీ సీరియల్ పై శ్రీను వైట్ల ఆసక్తి

రవితేజ హీరోగా శ్రీనువైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'వెంకీ' 2004లో విడుదలైన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకోవడమే కాదు.. ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. అందులోని పలు సన్నివేశాలను తలచుకోవడమే ఆలస్యం ప్రేక్షకుల ముఖాల్లో నవ్వులు పూస్తాయి. తాజాగా ఈ సినిమా సీక్వెల్ ఏ హీరోతో చేస్తారనే ప్రశ్నకు శ్రీను వైట్ల సమాధానమిచ్చారు. ఆయన తాజా చిత్రం 'విశ్వం' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో 'వెంకీ' గురించి మాట్లాడారు. వెంకీ' సీక్వెల్ ఎవరితో చేస్తాననేది చెప్పడం కష్టం. అందులో నటించే హీరో కచ్చితంగా నాకు మంచి స్నేహితుడై ఉండాలి. రవితేజ నాకు మంచి ఫ్రెండ్ కాబట్టి ఆ సినిమా అంత బాగా వచ్చింది. నేను ఏ హీరోతో చేసినా వాళ్లు నాకు స్నేహితులు అవుతారు. అలాంటి రిలేషన్ ఉన్నప్పుడే సినిమా బాగా వస్తుంది. ప్రస్తుతం చాలామంది టాలెంటెడ్ హీరోలు ఉన్నారు. వాళ్లందరూ కామెడీతో అలరిస్తున్నారు. వాళ్లలో ఎవరికైనా దీని సీక్వెల్ సెట్ అవుతుంది. ఒకరి పేరు చెప్పడం కష్టం అని చెప్పారు. 2004 మార్చి 26న విడుదలైన వెంకీ సంచలనం సృష్టించింది. రవితేజ పోషించిన వెంకీ పాత్ర, హీరోయిన్ స్నేహ నటించిన శ్రావణి పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకున్నాయి. హీరో ఫ్రెండ్స్ గ్యాంగ్ అలాగే గజాలాగా బ్రహ్మనందం, బొక్కా సుబ్బారావుగా ఏవీఎస్.. ఇలా ప్రతిఒక్కరూ వారి కామెడీతో అదరగొట్టారు. ముఖ్యంగా ట్రైన్ సీక్వెన్స్ సినిమాకే హైలైట్‌గా నిలిచింది. ఇప్పటికీ ఈ సినిమా దృశ్యాలు సోషల్ మీడియాలో షేర్ అవుతూనే ఉన్నాయి. దీనికి సీక్వెల్ రావాలని ఎంతోమంది కోరుకుంటున్నారు.




# పుష్ప-2 కోసం శరవేగంగా షూటింగ్

మూడేళ్ళుగా బన్నీ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న చిత్రం పుష్ప 2..అనేక కారణాల వల్ల ఈ సినిమా షూట్ ఆలస్యం అవుతూ వచ్చింది. ఈ క్రమంలో సినిమా రిలీజ్ డేట్ కూడా రెండు మూడు సార్లు మార్చారు. అందరి అభిమాన స్టార్ హీరోల నుండి సినిమాలు వస్తున్న బన్నీ ఫ్యాన్స్ కళ్ళు మాత్రం కాయలు కట్టాయి. ఈ నేపథ్యంలోనే దర్శకుడు సుకుమార్ సినిమాని జెట్ స్పీడ్‌లో ముందుకు తీసుకెళ్తున్నాడు. ఓ వైపు గ్లిమ్స్, సాంగ్స్ అప్డేట్స్‌కి మంచి ఆదరణ లభించగా.. మరో రెండు వండర్ ఫుల్ అప్డేట్స్ ఫ్యాన్స్‌లో జోష్ పెంచుతున్నాయి. పుష్ప మేకర్స్ ఇప్పటికే ఈ సినిమాని డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో షూటింగ్ లో వేగం పెంచిన దర్శకుడు సుకుమార్.. ఫస్ట్ హాఫ్ ఎడిట్ కాపీని లాక్ చేశారట. ఇక సెకండ్ హాఫ్ లో మిగిలి ఉన్న కొన్ని సన్నివేశాల షూట్ కోసం మూడు యూనిట్లు పనిచేస్తున్నాయి. ఇందులో ఒక యూనిట్ రంపచోడవరంలో పని చేస్తుండగా మరో రెండు యూనిట్లు వైజాగ్, యానాంలో పని చేస్తున్నాయి. ఎట్టకేలకు సినిమా రిలీజ్ దగ్గరపడటం, షూటింగ్ చకచకా సాగుతుండటం అభిమానులలో జోష్ పెంచింది. పుష్ప 1లో ఉన్న క్యారెక్టర్లనే ఈ సినిమాలో కొనసాగిస్తుండగా జగపతి బాబు అడిషనల్‌గా యాడ్ అయ్యారు. ఇక సినిమాలో ఒక ప్రత్యేకమైన ఐటమ్ సాంగ్ కోసం మొదట శ్రీలీలను సంప్రదించిన దిశా పటానిని ఓకే చేశారు. అయితే ఈ సినిమాలోని ఒక

పోస్టర్ విషయానికొస్తే.. ఎర్ర చందనం వ్యాపారాన్ని చిటికెన వేలుపై నిలబెట్టి చేయడగలడని సూచనగా దాన్ని హైలైట్ చేస్తున్నట్టు వినిపిస్తోంది. సుకుమార్ తెరకెక్కించే ప్రతి సీన్‌కు ఓ లాజిక్, కొన్ని రిఫరెన్స్‌లు ఉంటాయి. 'రంగస్థలం'లో జగపతిబాబు పాత్రకు పామును రిఫరెన్స్‌గా తీసుకున్నారు. సినిమా ప్రారంభంలో పామును ఏ విధంగా అయితే కొట్టి చంపుతారో అలాగే జగపతిబాబుని కూడా అలాగే కొట్టి చంపినట్లు చూపించారు. మరి ఇప్పుడు అల్లు గోరును హైలైట్ చేయడం వెనుక ఏముందో సుకుమార్





# ప్రేక్షకులకు నవ్వు ఆగదు: గోపీచంద్

"విశ్వం' చిత్రం షూటింగ్‌లో ప్రతి సన్నివేశం చేసేటప్పుడు నవ్వుకుంటూనే ఉన్నాం. వినోదం, యాక్షన్ అద్భుతంగా వచ్చాయి. థియేటర్లో కూర్చున్న ప్రేక్షకులకు నవ్వు ఆగదు... చాలా ఎంజాయ్ చేస్తారు. ఒక్క మాట చెప్పగలను... శ్రీను వైట్లగారు ఈజ్ బ్యాక్ విత్ బ్యాంగ్" అని గోపీచంద్ అన్నారు. శ్రీను వైట్ల దర్శకత్వంలో గోపీచంద్, కావ్యా థాపర్ జంటగా నటించిన చిత్రం 'విశ్వం'. దోనేపూడి చక్రపాణి సమర్పణలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్‌పై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 11న విడుదలవుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో గోపీచంద్ మాట్లాడుతూ%-% "శ్రీను వైట్లగారి సినిమా లో ఎంత వినోదం ఆశిస్తారో... అంతకు మించి ఇవ్వడానికి ఆయన 'విశ్వం' స్క్రిప్ట్‌పై దాదాపు 7 నెలలు పని చేశారు. నేను చాలా సినిమాలు చేశాను. ఆయన వద్ద ఉండే సౌకర్యం ఎక్కడా ఫీల్ అవ్వలేదు. రాజీ పడకుండా ఈ సినిమా తీసిన విశ్వప్రసాద్, చక్రపాణిగార్లకు కృతజ్ఞతలు" అని తెలిపారు.

# రజనీకాంత్ సూచనతో ... వేట్టయాన్..కథలో మార్పు

రజనీకాంత్ హీరోగా టి.జె.జ్ఞానవేల్ తెరకెక్కించిన చిత్రం 'వేట్టయన్' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఈ సినిమా కథ గురించి రజనీ ఓ సందర్భంలో చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. టి.జె.జ్ఞానవేల్ మొదట తీసుకువచ్చిన కథకు రజనీ మార్పులు సూచించారట. దానిలో కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయమని కోరారట. కుమార్తె సౌందర్య సిఫార్సు మేరకు రజనీకాంత్ 'వేట్టయన్' కథను విన్నట్లు చెప్పారు. 'టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో వచ్చిన 'జైభీమ్' సినిమా నాకెంతో నచ్చింది. కానీ, గతంలో జ్ఞానవేల్‌తో ఎప్పుడూ మాట్లాడే అవకాశం రాలేదు. 'వేట్టయన్' కథ వినమని సౌందర్య నాకు చెప్పడంతో విన్నాను. బాగుందనిపించింది. అయితే, ఈ సినిమా తీయడానికి చాలా డబ్బు ఖర్చవుతుంది. అందుకే కథలో కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయాలని కోరాను. 10 రోజుల సమయం అడిగాడు. 'కమర్షియల్ సినిమాగా మారుస్తాను. కానీ, నెల్సన్ దిలీప్‌కుమార్, లోకేశ్ కనగరాజ్‌ల సినిమాగా మార్చలేను. నా శైలిలో ప్రేక్షకులకు నచ్చేలా ఈ కథను మారుస్తాను' అని జ్ఞానవేల్ చెప్పాడు. 'నాకు అదే కావాలి.. లేదంటే లోకేశ్, దిలీప్‌ల దగ్గరకే వెళ్లేవాడిని కదా' అని చెప్పా. 10 రోజుల తర్వాత కథలో మార్పులు చేసి తీసుకొచ్చాడు. అది చూసి నేను ఆశ్చర్యపోయాను' అని రజనీకాంత్ తెలిపారు. ఈ సినిమాకు అనిరుధ్ మాత్రమే సంగీత దర్శకుడిగా ఉండాలని జ్ఞానవేల్ పట్టుపట్టినట్లు రజనీ గుర్తుచేసుకున్నారు. తమిళనాడులో గతంలో జరిగిన ఓ బూటకపు ఎన్‌కౌంటర్ నేపథ్యంతో దర్శకుడు టి.జె.జ్ఞానవేల్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఇది రజనీకాంత్‌కు 170వ చిత్రం. ఆయన ఇందులో రిటైర్డ్ పోలీసు అధికారిగా కనిపించనున్నట్టు సమాచారం. అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాజిల్, రానా, రితికాసింగ్, మంజు వారియర్, దుషారా విజయన్ కీలకపాత్రలు పోషించారు. తెలుగులోనూ అదే పేరుతో విడుదల కానుంది.

